సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | సోమవారం 22 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 266
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ప్రస్తుత వీసా, రెన్యువల్స్ దారులకు ఊరట

- తాజా ఫీజు పెంపు నిబంధన వర్తించదని వెల్లడి
- లక్ష డాలర్ల ఫీజు జీవిత కాలానికి చెల్లింపు
- ఒకసారి మాత్రమే చెల్లించే వెసులుబాటు
- కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికే వర్తింపు
- వైట్ హౌజ్ నుంచి కీలక ప్రకటన
- భారత విదేశాంగ శాఖ సైతం ప్రకటన విడుదల




అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి జారీ చేసే హెచ్1-బీ వీసా దరఖాస్తు ఫీజు పెంపుపై ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తుంది. ట్రంప్ నిర్ణయం ఎందరో ఉద్యోగార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. మిగతా 3 లో..

## జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను'

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాల ఘనతను మోదీ సొంతమా?
- రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం ఎందుకు పొడిగించలేదు
- పెట్రోల్, మద్యం, విద్యుత్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి
- మోదీ జీఎస్టీ ప్రకటనపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు

జీఎస్టీ)లో కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ 2 లో

## సంస్థల ఎన్నికల నిర్వహణపై సీఎస్ సమీక్ష

### జిల్లాల కలెక్టర్లతో సుదీర్ఘంగా టెలికాన్ఫరెన్స్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆదివారం సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఆ శాఖ డైరెక్టర్ సృజనతో కలిసి జిల్లాల కలెక్టర్లతో రెండున్నగంటలపాటు సుదీర్ఘంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ఏం చేద్దాం.. ఎలా వెళ్దాం.. 2 లో

## కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా. కె.ఎ. పాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. కేఏ పాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ మహిళా ఉద్యోగి షీ టీమ్‌ను ఆశ్రయించింది. బాధితురాలు కొంతకాలం నుంచి పాల్ కార్యాలయంలో పనిచేస్తున్నారని సమాచారం. కేఏ పాల్ తనపై లైంగిక వేధింపులపై పాల్పడుతున్నాడని వివరాలతో కూడిన ఆధారాలను బాధితురాలు షీ టీమ్‌కు సమర్పించింది. ఆమె ఫిర్యాదుతో కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు షీ టీమ్ 2 లో

## అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును వ్యతిరేకిస్తున్నాం

- కృష్ణా ట్రిబ్యునల్‌లో పోరాటం చేస్తున్నాం
- పెంపుపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుంది
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు 2 లో

**సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.**

# జీఎస్టీ సంస్కరణలు విప్లవాత్మకం

- ఇకపై కేవలం రెండు శ్లాబులు మాత్రమే
- రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గాయి
- పెట్టుబడులు, పొదుపు చాలా పెరుగుతుంది
- జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు రేపు, సెప్టెంబర్ 22న అమలులోకి వస్తాయన్నారు. తదుపరి తరం జీఎస్టీసంస్కరణలు, ఈ పొదుపు పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రేపటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్నారు. "జీఎస్టీని సంస్కరించాలనే ఈ నిర్ణయం స్వావలంబన భారతదేశం వైపు ఒక ప్రధాన అడుగు" అని ప్రధాని మోదీ జాతినుద్దేశించి అన్నారు. "జీఎస్టీ సంస్కరణ దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వివిధ పన్నుల కలయికగా ఉన్న మునుపటి పన్ను వ్యవస్థ సామాన్య పౌరుడికి మేలు చేస్తుంది. ప్రజా ప్రయోజనం కోసం, జాతీయ మిగతా 2 లో..




# నేటి నుంచే జీఎస్టీ 2.0

- దేశ ప్రజలకు కేంద్రం డబుల్ బొనాంజా..
- అమల్లోకి రానున్న జీఎస్టీ సంస్కరణలు
- మరింత సులభతరం కానున్న పన్ను రెట్లు
- జీఎస్టీ భారీగా తగ్గింపు, ట్యాక్స్ లిమిట్ పెంపు

దేశవ్యాప్తంగా నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. పన్ను రేట్లను సులభతరం చేయడం, అసంబద్ధతలను తొలగించడం లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, కొత్త పన్ను రేట్లు, మినహాయింపులపై ప్రజలు, వ్యాపారుల్లో నెలకొన్న పలు సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక వివరణాత్మక ప్రకటన విడుదల చేసింది. తరచూ తలెత్తే కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు ఇక్కడ ఉన్నాయి. టర్మ్ ప్లాన్లు, ఎండోమెంట్ పాలసీలు, యూలిప్‌లతో సహా అన్ని రకాల వ్యక్తిగత జీవిత బీమా మిగతా 2 లో..




# దాయాది మళ్లీ తోకముడిచింది

## టీమిండియా జైత్రయాత్ర

### పాక్‌పై భారత్ ఘన విజయం!

7 లో

**వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ విజయం**

**6 వికెట్ల తేడాతో మరోసారి పాకిస్థాన్ చిత్తు**

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ టీమిండియా విజయం సాధించింది. ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో మరోసారి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. అభిషేక్ శర్మ(39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.




## కన్నులపండువగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు!

బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వోప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది. పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊరిలో, ప్రతి వీధిలో పండగ శోభ సంతరించుకోగా.. ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మిగతా 2 లో..

# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు

### ఒక్కసారిగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు

**కూల్చివేతలను వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళన**



హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి. గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు హైటెన్షన్‌కు దారితీశాయి.. దీంతో గాజులరామారంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైడ్రా కూల్చివేతలను వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళన చేపట్టారు. ఇళ్ల కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు.. తాము కొనుక్కున్న ఇళ్లను కూల్చవద్దని వేడుకున్నారు. బతుకమ్మ పండుగ వేళ ఇళ్లను కూల్చివేయడంపై ఆవేదన వ్యక్తంచేశారు. జేసీబీలను అడ్డుకుని ధర్నాకు దిగిన గాజులరామారం బాధితులు.. ఇళ్లను అమ్మినవారిపై చర్యలు తీసుకోవాలని మిగతా 3 లో..

## తెలంగాణ ఉద్యమానికి చింతమడక పునాది

**నన్ను కుటుంబం నుంచి దూరం చేసిన వారిని వదిలిపెట్టను**

**ఈ మట్టి నుంచే ఒక ఉద్యమం మొదలై చరిత్ర సృష్టించింది**

**కేసీఆర్ ఇక్కడి నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగు**

**చింతమడక బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కవిత**



బీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను తన కుటుంబం నుంచే దూరం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టనని ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆమె, ప్రసంగం సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. కొందరు నేతల తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు చింతమడక వచ్చిన కవిత, బతుకమ్మ వేడుకల వేదికపై మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "సిద్దిపేట, చింతమడకను కొందరు తమ సొంత ఆస్తిగా భావిస్తున్నారు. నేను ఇక్కడికి వస్తుంటే ఇప్పటికీ ఆంక్షలు పెడుతున్నారు" అని ఆమె విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, ఇప్పుడు కూడా తనకు అడ్డంకులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమానికి చింతమడక గ్రామమే మిగతా 2 లో..



# హైదరాబాద్‌లో భారీ వర్షం..

### నీటమునిగిన రహదారులు

హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురిసింది. పలుచోట్ల వర్షం తీవ్రత ఎక్కువగా ఉండటంతో రహదారులు నీటమునిగాయి. ముఖ్యంగా బాలాపూర్, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, మహేశ్వరం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. బాలాపూర్‌లో 9.1 సెం.మీ, ఇబ్రహీంపట్నంలో 9 సెం.మీ, హయత్‌నగర్‌లో 8.5 సెం.మీ, అబ్దుల్లాపూర్‌మెట్‌లో 7.6 సెం.మీ, మహేశ్వరంలో 7.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ కుండపోత వర్షం కారణంగా అనేక ప్రధాన రహదారులపై నీరు నిల్వ ఉండి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి.హఠాత్తుగా కురిసిన వర్షంతో జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది అప్రమత్తమై నీటి పారుదల పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షం కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలిగింది. అయినా వర్షం ఉత్సాహాన్ని తగ్గించలేకపోయింది. బతుకమ్మ పండుగ సందడి నగరంలో కొనసాగింది. కుండపోత వాన పడుతున్నప్పటికీ మహిళలు బతుకమ్మలు ఆడుతూ పండుగ మిగతా 3 లో..

# సంపాదకీయం

## మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జివిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జివిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయిస్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# జీఎస్టీ సంస్కరణలు విప్లవాత్మకం



మొదటిపేజీ తరువాయి..

ప్రయోజనం కోసం జీఎస్టీని అమలు చేసాము. ఇప్పుడు దేశం డజన్ల కొద్దీ పన్నుల భారం నుండి విముక్తి పొందింది. 'ఒకే దేశం, ఒకే పన్ను' కల సాకారమైంది." అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తగ్గిన జీఎస్టీ రేటుతో పౌరులు తమ కలలను సాధించుకోవడం ఇప్పుడు సులభం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. చాలా రోజువారీ వస్తువులు మరింత సరసమైనవిగా మారాయి. 99% వస్తువులపై ఇప్పుడు 5% మాత్రమే పన్ను విధించడం జరుగుతుందని ఆయన అన్నారు. స్వతంత్ర భారతదేశంలోని ప్రధాన పన్ను సంస్కరణలు అన్ని రాష్ట్రాలను కలుపుకోవడం ద్వారా సాధ్యమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాల ఫలితంగా దేశం ఇప్పుడు డజన్ల కొద్దీ పన్నుల నుండి విముక్తి పొందిందని ప్రధాని అన్నారు.
2014లో దేశసేవ చేసే అవకాశం మాకు ఇచ్చినప్పుడు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా %+ూ%ని ప్రాధాన్యతగా చేసుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి వాటాదారుడితో చర్చించాము, ప్రతి రాష్ట్రంలోని ప్రతి సందేహాన్ని పరిష్కరించాము. ప్రతి ప్రశ్నకు పరిష్కారాలను కనుగొన్నాము" అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాయి. అభివృద్ధి కోసం పోటీలో ప్రతి రాష్ట్రాన్ని సమాన భాగస్వామిగా చేస్తాయి" అని ప్రధాని మోదీ అన్నారు. మన వ్యాపారులు పన్నుల వలలో చిక్కుకున్నారు. %మీూవీజు%లతో అనుబంధించిన వ్యాపారాల నుండి గొప్ప అంచనాలు ఉన్నాయి. మన చిన్న పరిశ్రమలు ఏమి ఉత్పత్తి చేసినా, అవి ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి 19 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. "నేను స్వదేశీని కొంటున్నానని గర్వంగా చెప్పండి" అని అన్నారు.

# నేటి నుంచే జీఎస్టీ 2.0

మొదటిపేజీ తరువాయి..

పాలసీలకు ఈ మినహాయింపు వర్తిస్తుంది. వీటి రీ-ఇన్సూరెన్స్‌కు కూడా జీఎస్టీ నుంచి మినహాయింపు ఉంటుంది.వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలు, ఫ్యామిలీ ఫ్లోటర్, సీనియర్ సిటిజన్ ప్లాన్‌లకు జీఎస్టీ నుంచి మినహాయింపు కల్పించారు. వీటి రీ-ఇన్సూరెన్స్‌కు కూడా ఇది వర్తిస్తుంది.దు. రోడ్డు మార్గంలో ప్రయాణికుల రవాణాపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లేకుండా 5% జీఎస్టీ కొనసాగుతుంది. ఆపరేటర్లు కోరుకుంటే ఐటీసీతో 18% ఎంచుకోవచ్చు. విమాన ప్రయాణంలో ఎకానమీ క్లాస్‌పై 5%, ఇతర క్లాసులపై 18% పన్ను ఉంటుంది.రవాణాలో విమాన ప్రయాణం లేకపోతే, పరిమిత ఐటీసీతో 5% పన్ను వర్తిస్తుంది. ఒకవేళ రవాణాలో కొంత భాగం విమాన మార్గంలో




జరిగితే, పూర్తి ఐటీసీతో 18% రేటు వర్తిస్తుంది.డెలివరీ సేవలు అందించే వ్యక్తి జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే, ఈ-కామర్స్ ఆపరేటర్ జీఎస్టీ చెల్లించాలి. ఒకవేళ సర్వీస్ ప్రొవైడర్‌కు రిజిస్ట్రేషన్ ఉంటే, వారే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. లోకల్ డెలివరీ సేవలపై 18% జీఎస్టీ వర్తిస్తుంది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన పనిలేదు. తయారీదారులు సవరించిన ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లు, రెగ్యులేటర్లకు పంపిస్తే సరిపోతుంది. మార్కెట్లో ఉన్న స్టాక్‌ను కొత్త ధరలతో బిల్లింగ్ చేస్తూ అమ్ముకోవచ్చు.మందులకు పూర్తి మినహాయింపు ఇస్తే, వాటి తయారీలో వాడే ముడిపదార్థాలపై చెల్లించిన పన్నుకు తయారీదారులు ఐటీసీని క్లెయిమ్ చేసుకోలేరు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, ఆ భారం వినియోగదారులపై పడుతుంది. అందుకే 5% రాయితీ రేటును కొనసాగిస్తున్నారు.పత్తిపై రివర్స్ ఛార్జ్ విధానంలో పన్ను విధిస్తారు, కాబట్టి రైతులు నేరుగా జీఎస్టీ చెల్లించరు. టెక్స్‌టైల్ పరిశ్రమకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చైన్ దెబ్బతినకుండా ఉండేందుకు ఈ విధానం సహాయపడుతుంది.ప్రత్యేక మినహాయింపులు ఉంటే తప్ప, సెప్టెంబర్ 22 నుంచి దిగుమతులపై ఐజీఎస్టీ సవరించిన రేట్ల ప్రకారమే విధిస్తారు.
ఈ మినహాయింపు కేవలం డైరీ యూహెచ్‌టీ పాలకు మాత్రమే. బాదం పాలు వంటి మొక్కల ఆధారిత పాల ఉత్పత్తులపై ఇంతకుముందు 18%, సోయా పాలపై 12% జీఎస్టీ ఉండేది. ఇప్పుడు అన్ని రకాల మొక్కల ఆధారిత పాలపై 5% పన్ను విధించారు.సమాజంలోని అన్ని వర్గాల వారు ఉపయోగించే సాధారణ వస్తువులు. జీఎస్టీ వ్యవస్థను సులభతరం చేయడమే ఈ తగ్గింపు ముఖ్య ఉద్దేశం. బ్రాండ్ లేదా ధర ఆధారంగా వేర్వేరు రేట్లు విధిస్తే పన్నుల విధానం సంక్లిష్టంగా మారుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## కన్నులపండువగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు!

మొదటిపేజీ తరువాయి..

ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా క్షేత్రంలోని మున్సిపాలిటీ, వివిధ వీధుల్లో, కోనేరు వద్ద అనేక మంది మహిళలు, యువతులు, చిన్నపిల్లలు సాంప్రదా య రీతిలో తెలంగాణ జానపద, బతుకమ్మ, గౌరీ దేవి పాటలుపాడుతూ ఆటలు ఆడారు. రాత్రి వేళలో బతుక మ్మలను వాడలో ఏర్పాటు చేసిన గుంతలు, కోనేరు, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. స్థానిక మున్సిపాలి టీ వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి బతుకమ్మ ఉత్సవా లు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ సహా, మాజీ మహిళా కౌన్సిలర్లు, రిసోర్స్ పర్సన్లు ఒకే రకం చీరెలు ధరించి



బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగా పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వివిధ వీధుల్లో, కోనేరు, గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ఎంపీడీవో కార్యా లయంలో అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, కార్యాల య సిబ్బంది బతుకమ్మను ఆడారు. కార్యక్ర మంలో ఎం పీవో రవిబాబు, పంచాయితీకార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.మండలంలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. రాంపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బద్దం తిరుప తిరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళలు పెద్ద ఎత్తు న తరలివచ్చి బతుకమ్మ ఆడారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరి గాయి. సాయంత్రం ప్రధాన కూడళ్ల వద్ద , ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మ పాటలతో వీధులన్నీ మార్మోగిపోయాయి. అనంత రం జన్మభూమినగర్‌చెరువులో, ప్రధానకూడళ్ల వద్ద, రాళ్లవా గులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా విశ్వనాథ ఆల యం ప్రధాన అర్చకుడు నరహరిశర్మ మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వం, ఆచార వ్యవహారాలకు బతుకమ్మ పండగ అద్దం ప డుతుందన్నారు. మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో ఉదయం వ్యాపారులు



వివిధ రకాల పూలను విక్రయించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో మార్కెట్‌లో పూలను కొనుగోలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణభవన్‌లో ఆదివారం నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. బీఆర్‌ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళా నేతలు తరలివచ్చారు. రంగురంగుల పూలు, కోటొక్క పాటలతో కోలాహలం నెలకొన్నది. 'బతుకమ్మ.. బతుకమ్మ మా తల్లీ బతుకమ్మా.. చిత్తూ చిత్తూల బొమ్మా.. శివుని ముద్దుల గుమ్మా.. బంగారు బొమ్మ దొరికెనమ్మా ఈ వాడలోనా.. బంతి పూదోటలన్నీ బంగారు వర్ణమై బతుకమ్మ రూపంలో మెరిసెనే..' లాంటి బతుకమ్మ పాటలతో తెలంగాణభవన్ ప్రాంగణం ప్రతిధ్వనించింది. మధ్యాహ్నం మహిళా నేతలందరూ కలిసి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం తెలంగాణభవన్ ప్రాంగణంలో ఉంచి 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో' అంటూ పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. చిన్నారులు సైతం వారితో పాదం కలిపారు. అనంతరం సమీపంలోని నీటి కొలనులో నిమజ్జనం చేశారు. అనంతరం ఫలహారం ఇచ్చిపుచ్చుకొని ఇండ్లకు తిరుగు పయనమయ్యారు.

## జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను'

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ప్రకటించిన మార్పులు ఏమాత్రం సరిపోవని, రాజ్యాంగబద్ధమైన జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాల ఘనతను ప్రధాని ఒక్కరే దక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించింది. ఆదివారం సాయంత్రం ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించిన అనంతరం కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ విభాగం జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "రాజ్యాంగబద్ధ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ చేసిన సవరణలకు తానే పూర్తి యజమాని అన్నట్లుగా ప్రధాని ఈ రోజు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు," అని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను' అని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అధిక పన్ను శ్లాబులు, నిత్యావసరాలపై భారీ రేట్లు, పన్ను ఎగవేతలు, సంక్లిష్టమైన నిబంధనలు వంటి సమస్యలతో జీఎస్టీ వ్యవస్థ నిండిపోయిందని ఆయన విమర్శించారు. 2017 జులై నుంచే తాము 'జీఎస్టీ 2.0' తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ విషయాన్ని 2024 ఎన్నికల మేనిఫెస్టో 'న్యాయ్ పత్ర'లో కూడా స్పష్టంగా చెప్పామని తెలిపారు.ప్రస్తుత సంస్కరణల్లోనూ అనేక లోపాలున్నాయని జైరాం రమేశ్ ఎత్తిచూపారు. దేశ ఉపాధికి వెన్నెముక అయిన ఎంఎస్‌ఎంఈలు ఇప్పటికీ విధానపరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్‌టైల్స్, పర్యాటకం, హస్తకళలు, వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి కీలక రంగాల్లోని సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. విద్యుత్, పెట్రోలియం, మద్యం, రియల్ ఎస్టేట్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్రాలకు జీఎస్టీ పరిహార కాలాన్ని మరో ఐదేళ్లు పొడిగించడంలో కేంద్రం విఫలమైందని, ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని దుయ్యబట్టారు."8 ఏళ్లు ఆలస్యంగా తెచ్చిన ఈ మార్పులు నిజంగా ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి జీడీపీ వృద్ధికి దోహదం చేస్తాయో లేదో వేచి చూడాలి" అని జైరాం రమేశ్ అన్నారు. గత ఐదేళ్లలో చైనాతో వాణిజ్య లోటు రెట్టింపు అయి 100 బిలియన్ డాలర్లను దాటిపోయిందని ఆయన గుర్తుచేశారు. నవరాత్రుల సందర్భంగా 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' జరుపుకోవాలన్న ప్రధాని పిలుపు నేపథ్యంలో కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం గమనార్హం.

## సంస్థల ఎన్నికల నిర్వహణపై సీఎస్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

మీరు రెడీగా ఉన్నారా? హైకోర్టుకు ఈ నెల 30వ తేదీలోపు సమాధానం చెప్పాల్సి ఉన్నందున.. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడవచ్చు. రిజర్వేషన్ల పరిస్థితి ఏమిటి? ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టడమా? లేదా సర్పంచ్‌ల ఎన్నికకు పోదామా? అన్నీ ఒకేసారి పెట్టడం సాధ్యమా? ప్రజలు ఏమనుకుంటున్నారు? ఎన్నికలపై ప్రజల పల్స్ ఎలా ఉన్నది?'.. ఇలా అనేక అంశాలపై సీఎస్ అధికారులతో చర్చించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా బీసీ



కమిషన్ డాటా కూడా కలెక్టర్లకు అందజేశారు. రఫ్‌గా రిజర్వేషన్లు అమలుపై కరసత్తు చేయాలని ఆదేశించినట్టు సమాచారం. తాజాగా ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేవని చెప్పడం, మరోవైపు స్థానిక పోరుపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. గత ఫిబ్రవరిలోనూ ఎంసీఆర్‌హెచ్చార్డీలో కలెక్టర్లు, ఎంపీడీవో ఇతర అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించారు. అప్పుడు ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతున్నది అన్నట్టుగా కాంగ్రెస్ నేతలు లీకులు ఇచ్చారు. తీరా చూస్తే ఏమీలేదు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని సర్వేల్లో, ఫీడ్‌బ్యాక్‌ల్లో తేలడంతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. ఈ నేపథ్యంలో కొందరు సర్పంచ్‌లు హైకోర్టును ఆశ్రయించడంతో సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు విధించిన డెడ్‌లైన్ సమీపిస్తున్న తరుణంలో ఈ సారి కనీసం షెడ్యూల్ ప్రకటించాలని చూస్తున్నట్టు తెలిసింది. అయితే, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్నట్టు ప్రభుత్వం జీవో జారీచేయాల్సి ఉంటుంది. జీవోను సవాల్ చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే న్యాయ విచారణకు అది నిలబడదని న్యాయ నిపుణులు చెప్తున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే.. జీవో జారీ తర్వాత రిజర్వేషన్ల కేటాయింపు, మ హిళా రిజర్వేషన్లు, రొటేషన్ మార్పు, గెజిట్ జారీకి ఎటులేదన్నా కనీసం వారం పది రోజులు పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే వార్డులవారీగా పో లింగ్ కేంద్రాలను, ఓటర్ల తుది లిస్టును తె లంగాణ ఎన్నికల కమిషన్ సిద్ధం చేసింది

## కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

మొదటిపేజీ తరువాయి..

బదిలీ చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కేసును నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు."కొద్దిరోజులుగా కేఏ పాల్ లైంగికంగా వేధిస్తున్నాడు. పని పేరుతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. వాట్సాప్‌లో అసభ్యకరమైన మెస్సేజ్ లు చేస్తున్నాడు." అని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. పోలీసుల సమాచారం ప్రకారం, ఆమె అందించిన ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరెవరికైనా %షశీతీఎజూశ్రీఘఎవ% లో ఇలాంటి అనుభవాలు ఎదురైతే, వెంటనే షీ టీమ్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పంజాగుట్ట పోలీసులు ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కేసు రాజకీయంగా సంచలనం రేపే అవకాశముంది. కేఏ పాల్ టీం మాత్రం మహిళ ఆయనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొంది. ప్లాన్ ప్రకారం ఆయనపై ఆరోపణలు చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేఏ పాల్ బరిలోకి దిగుతారని ప్రచారం జరగడంతో కొందరు ఆయనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని టీం చెబుతోంది. అందులో భాగంగానే కేఏ పాల్ ప్రతిష్ట దిగజార్చేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని ఆయన టీం పేర్కొంది. ఆయనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. కేఏ పాల్ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై చట్ట ప్రకారం పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించింది.

## అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును వ్యతిరేకిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

మండలం గుండెబోయిన గూడెం శివారులో జరుగుతున్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ పనులను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఆల్మట్టి డ్యాం పెంపుపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుందని, దీనిపై కృష్ణా ట్రిబ్యునల్‌లో పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. తాను సోమవారం ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.కృష్ణా, గోదావరి జలాల కోసం తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు సంసిద్ధంగా ఉన్నామని, దీనిపై త్వరలో కార్యాచరణ చేపడుతమని పేర్కొన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్ట్ బరాజ్ పునరుద్ధరణ పనులు చేసేందుకు ముందుకు వెళ్తామని చెప్పారు. గుండెబోయిన గూడెం గ్రామశివారులో రూ.302 కోట్లతో నిర్మిస్తున్న జాన్‌పహాడ్ లిఫ్ట్ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



## తెలంగాణ ఉద్యమానికి చింతమడక పునాది

మొదటిపేజీ తరువాయి..

పునాది అని కవిత గుర్తుచేశారు. "ఈ మట్టి నుంచే ఒక ఉద్యమం మొదలై చరిత్ర సృష్టించింది. కేసీఆర్ గారు ఇక్కడి నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగు ముందుకేశారు" అని తెలిపారు. చిన్నప్పటి నుంచి ఈ గ్రామంలో కులాలు, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకునే సంస్కృతిని చూశానని, అదే స్ఫూర్తితో తాను రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా తన ఆవేదనను వెళ్లగక్కిన కవిత, "కేసీఆర్‌కు చెడ్డపేరు తెచ్చే వారి గురించి నేను మాట్లాడినప్పుడు, నాపైనే దుష్ప్రచారం చేసి బద్నాం చేశారు. నా కుటుంబం నుంచి నన్ను వేరు చేసిన వాళ్లను నేను వదలను" అంటూ భావోద్వేగంతో హెచ్చరించారు. చింతమడక చిరుతపులులను కన్న గడ్డ అని, ఎన్ని రాజకీయ ఆంక్షలు పెట్టినా మళ్లీ ఇక్కడికి వస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ఆమె బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మరిపెడ మండలంలోని చింతలగడ్డ తండాకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదు

## తండాలో మీ నిరుపేదలకు కేటాయించాలి సవితితల్లి ప్రేమను ఒలకబోస్తున్న ఎమ్మెల్యే

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 21 (సాక్ష్యం న్యూస్)

సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు కట్టిస్తామన్నారు. కానీ సంపన్నులు మాత్రమే ఇల్లు వచ్చాయని తండావాసులు వాపోయారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చింతలగడ్డ తండా లోని గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించలేదని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేశామని ఆంగోత్ బోడియా, శాంతి, మౌనిక, శివ, తేజ, బిచ్చ, రవీందర్, వెంకన్న, శ్రీను, సురేష్, సోనా, కళ్యాణ్, శ్రీకాంత్లు ఆదివారం అన్నారు. అనంతరం వారు మాట్లాడారు. చింతల గడ్డ తండా లోనే 500 మంది జనాభా ఉండగా, 384 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 90 శాతం ఓట్లు అధికార పార్టీకే ఓటు వేశామని అన్నారు. అయినప్పటికీ కూడా మా తండా పై అధికార పార్టీకి దయ లేదన్నారు. తండాలో 15 మంది నిరుపేద ఉన్నారు. వారందరూ ఎన్నో ఏళ్ల నుంచి పూరిగుడిసెలలోనే నివాసం ఉంటున్న మనీ ఆవేదన వ్యక్తపరిచారు. పేదలైన గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చింతలగడ్డ తండా పైన సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నారని తండావాసులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మా తండాకు వచ్చిన దాఖలాలే లేవని వాపోయారు. ఇప్పటికైనా మా తండాను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు వేడుకుంటున్నారు.



# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు



మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ వేళ ఇళ్లను కూల్చివేయడంపై బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. హైడ్రా కూల్చివేతల ప్రాంతంలో బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సర్వే నంబర్ 307లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసింది.

ఆక్రమణదారుల చేతుల్లో దాదాపు రూ.4,500 నుంచి 5000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల సహకారంతో గాజులరామారంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. హైడ్రా అధికారుల చర్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

తాము లక్షల్లో డబ్బులు చెల్లించి ఇంటిని కొనుక్కున్నామని, అమ్మినవారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా తమ నివాసాలను కూల్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. హైడ్రా చర్యలను నిరసిస్తూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిలబడి వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం గాజులరామారంలో మొత్తం 300 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమణకు గురైనట్లు హైడ్రా స్పష్టం చేసింది. వంద ఎకరాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం మిగిలిన 200 ఎకరాల భూమిని సైతం కాపాడేందుకు హైడ్రా రూ.15 వేల కోట్ల విలువ గల 300 ఎకరాల భూమికి కంచె వేయాలని యోచిస్తోంది. గాజులరామారం, ఐటీ కారిడార్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, %u+×ూజ%, హెచ్ఎండీయే, హౌసింగ్ బోర్డు వంటి సంస్థలకు గత



ప్రభుత్వాలు భూములు కేటాయించినా, వాటిని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు కబ్జాదారులు గ్రూపులుగా ఏర్పడి ఆ భూములను ఆక్రమించారు. కొందరు నేరుగా ప్లాట్లు విక్రయించగా, కొందరు చిన్న ఇండ్లు కట్టి బడ్జెట్ ధరలలో అమ్మేస్తున్నారు. కేవలం 3, 4 ఏళ్లలోనే 103 ఎకరాల భూమిని ఆక్రమించారని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40 నుండి రూ.50 కోట్లు ఉంది. దాంతో ఆక్రమణలో ఉన్న భూముల విలువ రూ.4,500 నుంచి 5000 కోట్ల మధ్య ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసరాల్లో ఉండే వారిని తక్కువ ధర అని ఆకర్షించి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్ముతున్నారు. తమకు రెవెన్యూ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారుల నుంచి పర్మిషన్ వచ్చిందని, బిల్లులు ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. తక్కువ ధరలకే ఇంటిని సొంతం చేసుకోవాలని కొంతమంది అప్పులు చేసి మరీ ఇళ్లు కొనుగోలు చేస్తున్నారు. కబ్జా భూములపై ఫోకస్ చేసిన హైడ్రా అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో గాజులరామారంలో ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. అయితే వీటిని విక్రయించిన కబ్జాదారులతో పాటు పర్మిషన్లు ఇచ్చిన అధికారులు, సిబ్బందిపై ముందుగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆ ప్రాంత వాసులు హైడ్రా అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కాగా.. గాజులరామారం ఇళ్ల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. గాజులరామారంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రంగనాథ్ తెలిపారు. వందలాది ఎకరాలను ఆక్రమణదారులు కబ్జా చేశారన్నారు.

2014కి ముందు ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం 275 ఎకరాల భూమి ఇచ్చిందని.. భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్లు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని.. తెలిపారు. రాజకీయ నేతలతో కొందరు అధికారులు కుమ్మక్కయ్యారని.. భూమిని పేదలకు అమ్మేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పేదల ఇళ్లను కూల్చొద్దని చెప్పాం.. ఖాళీగా ఉన్న ఇళ్లను మాత్రమే కూలుస్తున్నామని తెలిపారు.

గాజులరామారంలోని భూములు స్వాధీనం చేసుకుని కంచె వేస్తామని రంగనాథ్ తెలిపారు.

# నాకు నోబెల్ ఇవ్వండి

## చాలా యుద్ధాలను నేనే ఆపా.. ఇండియా-పాక్ యుద్ధాన్ని ఆపేశా! డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాట

వాణిజ్యంతో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నిలువరించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాట పాడారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక ఏడు యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలన్నారు. న్యూయార్క్‌లో కార్నర్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకుడు ఇచ్చిన విందులో పాల్గొన్న ట్రంప్ 60 శాతం యుద్ధాలను వాణిజ్యంతోనే ఆపానని చెప్పారు.'నేను సుదీర్ఘ చర్చలు జరిపిన తరువాత భారత్, పాకిస్థాన్‌లు తక్షణం, పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి' అని ట్రంప్ మే 10న మొదటిసారి ప్రకటించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 40 సార్లు ఆయన ఇదే పాట మళ్లీ మళ్లీ పాడుతూనే ఉన్నారు. అయితే ట్రంప్ వాదనలను భారత్ తోసిపుచ్చింది. భారత్, పాక్ ఉద్రిక్తతలను నివారించడంలో మూడో పక్షం (ట్రంప్) పాత్ర లేదని తేల్చిచెప్పింది.ప్రపంచ వేదికపై మేము ఎన్నో గొప్ప పనులు చేస్తున్నాం. శాంతి ఒప్పందాలను కుదిరేలా చేస్తున్నాం. అనేక యుద్ధాలను ఆపేస్తున్నాం. ముఖ్యంగా భారత్-పాక్ ఉద్రిక్తతలను, థాయిలాండ్-కాంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, కొసావో-సెర్బియా, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్ట్-ఇథియోపియా, రువాండా-కాంగో యుద్ధాలను ఆపామని అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలోకి ఏప్రిల్ 22న పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులు సృష్టించిన ఈ మారణహోమంలో 26 మంది అమాయకులు మరణించారు. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేల్లోని ఉగ్రస్థావరాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో పాక్ నేరుగా భారత్‌పై దాడులకు తెగబడింది. నాలుగు రోజులపాటు ఇరుదేశాల మధ్య భీకరమైన రీతిలో క్షిపణులు, డ్రోన్ల దాడులు జరిగాయి. చివరికి పాక్ కాల్పుల విరమణ చేసుకుందామని కాళ్లబేరానికి రావడంతో మే 10న భారత్ అందుకు అంగీకరించింది.భారత్-పాక్ సైన్యాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ మధ్య ప్రత్యక్ష చర్చల తర్వాత కాల్పుల విరమణకు ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. అంతేతప్ప ఏ ఇతర దేశాల నాయకుడు (డొనాల్డ్ ట్రంప్) ఆపరేషన్ సిందూర్ ఆపమని భారతదేశాన్ని అడగలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత పార్లమెంట్‌లో చెప్పారు. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో పక్షం జోక్యం లేదని తేల్చిచెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగితే, నాకు నోబెల్ శాంతి బహుమతి కచ్చితంగా వస్తుందని చాలా మంది చెప్పారు. అది సరే కానీ, మిగతా ఏడు యుద్ధాల సంగతేంటి? నేను ఇప్పటి వరకు ఏడు యుద్ధాలను ఆపాను. అందుకైనా నాకు నోబెల్ ఇవ్వాలి కదా! పుతిన్‌తో మంచి సంబంధాలు ఉండటంతో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని సులభంగా నిలువరించవచ్చని మొదట్లో భావించాను. అయితే అది చాలా సంక్లిష్టంగా ఉంది. కానీ ఏదో ఒక రీతిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు.

కాగా బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇటీవల పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఈ అంశంపై అఫ్గానిస్థాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి ఇవ్వకపోతే అఫ్గాన్‌పై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడారు. బగ్రామ్ ఎయిర్‌బేస్ స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గానిస్థాన్‌తో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని, ఒక వేళ వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అయితే ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా బలగాలను ఆ ప్రాంతానికి పంపుతారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దానికి బదులిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద బగ్రామ్ ఎయిర్ బేస్‌ను ఉచితంగానే అఫ్గానిస్థాన్‌కు ఇచ్చామని, త్వరలో మళ్లీ దాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ ఇటీవల ప్రకటించారు. రన్‌వే బలం, విస్తీర్ణం విషయాల్లో ఆ వైమానిక స్థావరం చాలా శక్తివంతమైందని, అక్కడ ఏదైనా ల్యాండ్ చేయవచ్చని తెలిపారు. పెద్ద గ్రహాన్ని కూడా ఆ ఎయిర్ బేస్‌పై దింపొచ్చొని, అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ అసమర్థత వల్లే గతంలో బగ్రామ్ వైమానిక స్థావరాన్ని అమెరికా ఆర్మీ వదులుకుందని ట్రంప్ పేర్కొన్నారు.

# పోలీసు వాహనాలపై 'టీఎస్' స్థానంలో 'టీజీ'

## ప్రభుత్వ నిర్ణయం మేరకు పోలీసు శాఖ చర్యలు

హైదరాబాద్ నగర రోడ్లపై తిరిగే పోలీసు వాహనాల రూపురేఖలు మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంక్షిప్త నామాన్ని 'టీఎస్' నుంచి 'టీజీ'గా మార్చిన నేపథ్యంలో, హైదరాబాద్ పోలీసులు తమ వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, కొత్త 'టీజీ' నెంబర్ ప్లేట్లతో కూడిన 134 పెట్రోలింగ్ వాహనాలను ఆదివారం తిరిగి విధుల్లోకి ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచనలతో ఈ మార్పులు జరుగుతున్నాయి. సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీఏఆర్) హెడ్‌క్వార్టర్స్ అధికారులు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 188 ప్రభుత్వ వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు, వాటికి అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పాత ప్లేట్లను తొలగించడం, బంపర్లు, డోర్లకు పెయింటింగ్, ఇంజిన్ రిపేర్లు, ఇతర పనుల కోసం సుమారు రూ. 1.6 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీఏఆర్) తెలిపారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర సమయాల్లో తక్షణ స్పందన వంటి కీలక విధుల్లో ఈ వాహనాలు పాలుపంచుకుంటాయని అధికారులు పేర్కొన్నారు. తొలి దశలో పెట్రోలింగ్ వాహనాల ప్రక్రియ పూర్తి కాగా, త్వరలోనే ట్రాఫిక్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, పైలట్, ఇంటర్‌సెప్టర్ వాహనాలకు కూడా 'టీజీ' నెంబర్ ప్లేట్లను అమర్చనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనాలను ఎల్లప్పుడూ శుభ్రంగా, మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024 ఫిబ్రవరిలో రాష్ట్ర సంక్షిప్త నామాన్ని మార్చాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం ఎలాంటి నియమాలు పాటించకుండా 'టీఎస్'ను ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కూడా వాహన రిజిస్ట్రేషన్ల కోసం 'టీజీ' కోడ్‌ను అధికారికంగా ప్రకటించడంతో, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో ఈ మార్పును అమలు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం..

మొదటిపేజీ తరువాయి..

ఉత్సాహాన్ని కొనసాగించారు. జోరు వానలోనూ "తగ్గేదే లేదంటూ బతుకమ్మలు ఆడిన మహిళల ఉత్సాహం చూసి అక్కడున్నవారు ఆశ్చర్యపోయారు. ఎస్సార్ నగర్, అమీర్‌పేట్, బోరబండ, ఖైరతాబాద్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, మల్లంపేట్, బహుదూర్‌పల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, బాలానగర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, ఆల్విన్ తదితర కాలనీ ప్రాంతాల్లో భారీగా కురుస్తోంది. దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, చంపాపేట, రామంతాపూర్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, బేగంపేట్, ప్యాట్నీ, పారడైస్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరి, కాప్రా, ఏఎస్‌రావునగర్, కుషాయిగూడ, చర్లపల్లి, జవహర్‌నగర్, నాగారంలో వర్షం దమ్మాయిగూడ, రాంపల్లి, కీసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

మరోవైపు తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హైదరాబాద్ సహా ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఇదిలా ఉండగా సోమవారం కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతంతో ఈ నెల 25వ నాటికి అల్పపీడన ఏర్పడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో వర్షాలు పడుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న ఈ వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.



# ప్రస్తుత వీసా, రెన్యువల్స్ దారులకు ఊరట

ఈక్రమంలో తాజా 1-బీ వీసాపై వైట్ హౌస్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుత వీసాలకు, రెన్యువల్స్ కి తాజా ఫీజు పెంపు నిబంధన వర్తించదని వెల్లడించింది. కొత్తగా వచ్చే ఏడాది నుంచి జారీ చేయనున్న వీసాలకు మాత్రమే లక్ష వీసాలకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుత వీసాదారులకు, రెన్యువల్‌కు వర్తించదు. ఇది కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుంది' అని ఆమె తెలిపారు. ఈ కొత్త నిబంధనపై భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా హెచ్1-బీ వీసా




డాలర్ల ఫీజు వర్తిస్తుందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. 2025 లాటరీ వీసాలకు సైతం పాత ఫీజులే వర్తిస్తాయని వెల్లడించింది. అయితే కొత్తగా హెచ్1 బి వీసాకు దరఖాస్తు చేసుకునే వారు లక్ష డాలర్ల ఫీజు జీవిత కాలానికి ఒకసారి మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టీకరించింది. ఇప్పటికే హెచ్1-బీ వీసాలు కలిగి ఉన్నవారు, ప్రస్తుతం యూఎస్ వెలుపల ఉన్నవారు తిరిగి ప్రవేశించడానికి ఫీజు వసూలు చేయమని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఎక్స్‌లో చేసిన ట్వీట్‌లో స్పష్టం చేశారు.ఇది వార్షిక రుసుము కాదు. ఇది పిటిషన్‌కు మాత్రమే వర్తించే ఒకేసారి చెల్లించాల్సిన రుసుము. హెచ్1-బీ వీసా హెూల్డర్లు ఎప్పటి మాదిరిగానే దేశం విడిచి వెళ్లి తిరిగి ప్రవేశించవచ్చు. వీరికి నిన్నటి ప్రకటన ఏవిధంగానూ ప్రభావితం చేయదు.. ఇది కొత్త కార్యక్రమంపై ప్రతిపాదిత ఆంక్షలకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ నిర్ణయం ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నాము. భారతీయ పరిశ్రమ కూడా ఈ నిబంధనలకు సంబంధించి కొన్ని అపోహలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని తెలిపింది.

ఈ నేపథ్యంలో అమెరికాలో ఉన్న భారతీయులకు సహాయం చేసేందుకు భారత రాయబార కార్యాలయం ఒక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌ను విడుదల చేసింది. ఈ నంబర్ ద్వారా తక్షణ సహాయం కావాల్సిన భారతీయులు సంప్రదించవచ్చు.౦1-202-550-9931 (ఫోన్ %ు% వాట్సాప్). ఈ నంబర్ సాధారణ కాన్సులర్ సేవల కోసం కాదని, కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ నంబర్ ఉపయోగించాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.




రికవరీ అధికారి - I / II కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
బెంగళూరు (DRT 2)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ
ఆర్థిక సేవల శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - II కర్ణాటక (బెంగళూరు)
4వ అంతస్తు, టెలిఫోన్ హౌస్, రాజ్ భవన్ రోడ్,
బెంగళూరు, పిన్ కోడ్ - 560001

**సవరణ**

"ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు "ఉదయకల" - బెంగళూరు ఎడిషన్ మరియు "బిజినెస్ స్టాండర్డ్" మరియు "సాక్ష్యం" - హైదరాబాద్ ఎడిషన్‌లో **07.07.2025** న ప్రచురించబడిన "**M/S AGS ఇన్ఫోటెక్ లిమిటెడ్ TRC NO. -135/2018**" DRT నోటీసు యొక్క మా ప్రకటనకు సంబంధించి, ప్రకటనలో "**యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**" అని పేర్కొన్న బ్యాంక్ పేరును "**పంజాబ్ నేషనల్ బ్యాంక్**" అని చదువుకోగలరని దయచేసి గమనించండి.

**BANDARI SRINIVAS INSTITUTE OF TECHNOLOGY (Estd.2003)**
Gollapally(V), Chevella(M), R.R. Dist. – 501 503 TG
(Approved by AICTE/Govt. of Telangana and Affiliated to JNTUH)
Ph.No. 9866222406, 9866407548

**MBA ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS : 2025-26**

Applications are called for the Academic Year 2025-26 under 'B' category seats for admission into MBA course in BSIT.

| Course | Intake | 'B'Category Seats |
|---|---|---|
| MBA | 60 | 14 |

Filled in applications in hard copy can be submitted in the college office during the College timings between 9:30AM to 4:00PM until 05-10-2025.

Date:22-09-2025
Hyderabad

Sd/- Principal

**ST. MARY'S CENTENARY COLLEGE OF MANAGEMENT**
Managed by HAES, Approved by AICTE and Affiliated to OU
P.R.No.9-1-257/1, St. Francis Street, Sec-bad-500003, TG, India
www.smccom.ac.in Ph: 8919119771

**MBA ADMISSION NOTIFICATION FOR B - CATEGORY SEATS 2025-2026**

| Course | I-CET Code | Intake | "B" Category: 30% |
|---|---|---|---|
| MBA | SMRYSF | 120 | 36 |

- The admissions will be made as per TGCHE Guidelines
- The duly filled in application forms should be submitted by 27-09-2025
- Please contact our college office between 9:00 am to 4:00 pm

Sd/- Director

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వలిగొండ /సెప్టెంబర్ 21 (సాక్ష్యం): మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు మీసాల వెంకటేష్ కు 23 వేలు, సిరికంటి స్వామికి 60 వేలు, కందుకూరి బిక్షపతి కి 60 వేలు, బంగారు పెంటమ్మకు 25 వేలు, మీసాల పరమేష్ కు 32 వేల రూపాయల చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటేష్ గౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షులు బంగారు మహిపాల్, మాదుగుల గిరిబాబు, బంధారపు రవీందర్ గౌడ్, సిర్పంగి స్వామి, మీసాల యాదయ్య, నాగేల్లి మల్లయ్య, టేకు సోమశేఖర్, కందుకూరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



వలిగొండ/ సెప్టెంబర్ 21 (సాక్ష్యం): తొలి, మలిదశ ఉద్యమకారులు ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని మండల పద్మశాలి సంఘం మరియు మార్కండేయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయం కలిగిన ఉద్యమ నేతని, దశాబ్దాల తెలంగాణ పోరాటానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు సాయిని యాదగిరి, దొంత శ్యాంసుందర్, నామాల జగన్మోహన్, పెండెం విగ్నేష్, గర్దాసు మనోహర్, గంజి నారాయణ, దొంత శంకరయ్య, ఐటీపాముల కుమార్, జిల్లా నందయ్య, గంజి బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, వంగరి రమేష్, పాపని రాజు, కూరపాటి భూమయ్య, పారుపల్లి నరసింహ, మిర్యాల శేఖర్, పున్న ఆంజనేయులు, నవీన్, వాలందాసు లక్ష్మీనారాయణ, బోడ ఈశ్వర్, గంజి ధనంజయ, పాపని లక్ష్మయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయాలి



వలిగొండ/ సెప్టెంబర్ 21 (సాక్ష్యం): మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో నీటి శుద్ధి యంత్రం మరమ్మత్తులకు నోచుకోవడంతో గత మూడు సంవత్సరాలుగా గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి పాడైపోయిన నీటి శుద్ధి యంత్రాన్నికి మరమ్మత్తులు చేపట్టి, నూతన నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి శుద్ధి యంత్రం పాడవడంతో గ్రామంలోని మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక శాసనసభ్యులు గతంలో దివిస్ కంపెనీ ద్వారా నీటి శుద్ధి యంత్రాన్ని మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారని, నేడు హామీని వెంటనే అమలు పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, చేగూరి నరసింహ, మాదుగుల వెంకటేశం, ఆకుల మారయ్య, గోగు కిష్టయ్య, మీసాల గౌరమ్మ, సాయమ్మ, కందుకూరి బాలమ్మ, మీసాల అందాలు, యాదమ్మ, సిర్పంగి చంద్రమ్మ, పల్లెర్ల లక్ష్మమ్మ, మీసాల పార్వతమ్మ, సిర్పంగి దుర్గ, మానస, బంగారి దీప్తి, మీసాల వాసుదేవ్, బంగారి బుచ్చయ్య, మీసాల లచ్చయ్య, కానుగు శ్రీనివాస్, కందుకూరి అంజయ్య, పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తాంజనేయ స్వామి
# దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి నెలలో అమావాస్య సందర్భంగా ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారందరికీ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,మంచికంటి భాస్కర్,బొబ్బిల్ల రాజు ముదిరాజ్,మునుకుంట్ల సత్యనారాయణ, సోమారపు సత్తయ్య,సిలివేరు శ్రీశైలం, గుజ్జల రవీందర్ రెడ్డి, ఉష్కగుల రమేష్,ఎర్రోజు యజ్ఞమాచారి,బత్తుల రమేష్,ఉడుగు శ్రీను,ఉడుగు నరసింహ,రాజాపేట శివ చారి, వీరమల్ల యాదయ్య, ఒచెవగొని మహేష్ గౌడ్, తదితర భక్తులు పాల్గొన్నారు.

### ఓజి మూవీ బెన్ఫిట్ షో టికెట్
### 1,29. 999/- రూపాయలకు వేలం పాటలో
# దక్కించుకున్న ఆముదాల పరమేష్




చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం ) పవన్ కళ్యాణ్ నటించిన (ఓజీ) మూవీ సెప్టెంబర్ 25 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస థియేటర్లో జన సేన పార్టీ నాయకులు బెనిఫిట్ షో టికెట్ వేలం వేయగా 1,29. 999/- రూపాయలకు పవన్ కళ్యాణ్ వీర అభిమాని ఆముదాల పరమేష్ దక్కించుకున్నారు. వారిని జనసేన పార్టీ నాయకులు పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఓజీ మెమొంటో ను జబర్దస్త్ వినోదిని చేతుల మీదగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పర్నే శివారెడ్డి, ఒతొర్పునూరి లింగస్వామి మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ (ఓజీ) సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతున్న సందర్భంగా బెనిఫిట్ షో మొదటి టికెట్ ను వేలంపాటలో కైవసం చేసుకున్న ఆముదాల పరమేష్ ను ఈ సందర్భంగా అభినందించారు. వేలంపాటలో వచ్చిన డబ్బులను స్టేట్ జనసేన పార్టీ కార్యాలయముకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వేలంపాట కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య
## కేంద్రమును తనిఖీ చేసిన పుట్ల శ్రీనివాస్



చిట్యాల సెప్టెంబర్ 21(సాక్ష్యం) చిట్యాల మండలము తాళ్ల వెల్లంల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రమును జిల్లా వైద్యాధికారి డా పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీకి గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలని సూచించారు. అనంతరము రోజువారి పేషెంట్లు పట్టిక పరిశీలించడం జరిగింది.ఆస్పత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్,అలాగే మందులు నిలవచేసి గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా కళ్యాణ్ చక్రవర్తి,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుజిత,ఏఎన్ఎంలు ఎం పద్మ,బి శైలజ,ఆశలు,కే రేణుక,జె విజయ, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కాటం మహేష్‌కు
## నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల



చిట్యాల సెప్టెంబర్ 21(సాక్ష్యం) చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కాటం మహేష్ ఇటీవల కాలంలో మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మృతుని పిల్లల చదువుల విషయంలో భవిష్యత్తులో తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేష్, డిసిసి కార్యదర్శి కందిమల్ల శిశుపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, అద్దెల లింగారెడ్డి,పొట్లపల్లి రవి, తెలుసూరి సైదులు, ఎర్రుల నరసింహ, సాగర్ల నాగరాజు, గంటా పుల్లారెడ్డి, కురు యాదయ్య, కాటం, గణేష్, మల్లేష్, పొట్లపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన
## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కోదాడ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) రెడ్లకుంట గ్రామంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగవరపు లక్ష్మణ్ రావు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ప్రశాంత్, వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు మల్లెల. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు నరేష్, గ్రామ కార్యదర్శి నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ మరియమ్మ, పిడమర్తి విజయ రాణి, పోలంపల్లి శీను, బండ్ల ప్రసాద్, అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు వరం.. సీఎం సహాయనిధి

– చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం ) ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకోలేని పేదల నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన గోరుకంటి శ్రీనివాస్ కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు మేరకు రూ. 60వేల విలువైన చెక్కు మంజూరైంది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ గా వ్యవహరిస్తుందన్నారు. అనారోగ్యాలకు గురైన నిరుపేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ గారు మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడు చేవెల్లి శివకృష్ణ, బొడిగె ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### చాతుర్వర్ణం శ్లోకానికి త్రైత సిద్ధాంత
# భగవద్గీతలో మాత్రమే అసలైన అర్ధం

– త్రిపువరం గ్రామంలో ధర్మ ప్రచారం



కోదాడ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత గ్రంథాన్ని 330 మందికి పైగా స్వామీజీలు తమదైన శైలిలో వివరణ వ్రాసినప్పటికీ త్రైత సిద్ధాంత భగవద్గీతలో అసలైన అర్థం ఉందని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యుడు మేడా వెంకట నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి పరిచయం చేశారు. ఆయన మాట్లాడుతూ చాతుర్వర్ణం శ్లోకానికి స్వామీజీలంతా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అంటూ 4 కులాల పేర్లు చెప్పి వివరణ వ్రాశారన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతలో చాతుర్వర్ణం అంటే దేవుడు సృష్టించిన 4 వర్ణాలు తామసులు, రాజసులు, సాత్వికులు, యోగులు అని శ్రీకృష్ణుడి నిజభావాన్ని బహిర్గతం చేశారన్నారు. 570 శ్లోకాలతో శ్రీకృష్ణుడి యదార్ధ భావాన్ని త్రైత సిద్ధాంత భగవద్గీత చూపుతుందన్నారు. ప్రపంచ విషయాల్లో కొట్టుకుపోతున్న మానవులకు జగద్గురువు శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత జ్ఞానం అర్థం కావాలంటే ప్రతిఒక్కరూ త్రైత సిద్ధాంత గ్రంథాలు చదవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి పరిచయ కార్యక్రమంలో జాస్తి శివరామకృష్ణ, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, సైదా, నర్సింహారావు పాల్గొన్నారు.

### కిట్స్ కళాశాలలో
## టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాబివృద్ధి పై శిక్షణ



కోదాడ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) కోదాడ లో ని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ఆధ్వర్యంలో బీటెక్ ఈఈఈ సివిల్ ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు, టాస్క్ నిపుణులు ఆంథోనీ డిసౌజ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థినులకు 21 వ సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్ పేరిట శిక్షణ ఇవ్వడం జరిగినదని, ఈ శిక్షణ ద్వారా ప్రతి విద్యార్థినికి కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్మెంట్, అనాలిటికల్ లీడర్ షిప్ స్కిల్స్ పెంచుకునేందుకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడు తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ , నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి శివాజీ, సివిల్ విభాగాధిపతి లక్ష్మణ్ మరియు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థి మనోహర్ మృతి అత్యంత బాధాకరం

– మనోహర్ కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందించిన ఎమ్మెల్యే



కోదాడ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన కుక్కడప్పు నాగేశ్వరరావు కుమారుడు మనోహర్ గత నెల రోజుల క్రితం వరద కాలవలో పడి చనిపోవడం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. భవిష్యత్తు ఉన్న విద్యార్థి అతి చిన్న వయసులో మృతి చెందారని వారి కుటుంబానికి తప్పనిసరిగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఐదు లక్ష రూపాయలను చెక్కును మృతి చెందిన విద్యార్థి తండ్రి నాగేశ్వరావుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి నాగేశ్వరావు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇర్లా సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ హిమబిందు సుమన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఇర్లా లక్ష్మారెడ్డి, నారపరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ వాజిద్ అలీ, బండి కోటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

### గోపిరెడ్డి నగర్‌లో
## ఎంగిలి పువ్వు బతుకమ్మ ఆట.. పాటకు సర్వం సిద్ధం

– తులసి, వెంపలి చెట్లకు ప్రత్యేక పూజలు

– గోపిరెడ్డి నగర్‌లో ఇంటింటా బతుకమ్మ సందడి షురూ

– పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు



కోదాడ సెప్టెంబర్ 21 (సాక్ష్యం) కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ ఆటపాట. కాగా ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఎంగిలిపువ్వు బతుకమ్మ ఆటపాటకు మైదానం సిద్ధం చేశారు. బతుకమ్మ పండుగ లో భాగంగా తొలి రోజు ఉదయం తులసి వెంపలి చెట్లకు స్థానిక మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయపరంగా తొలి రోజు ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కాగా గోపిరెడ్డి నగర్ లో ఇంటింటా బతుకమ్మ పండుగ సందడి నెలకొన్నది. పాఠశాలలకు సెలవులు రావడం బంధువులు మిత్రులతో ఇళ్లలో సందడిగా ఉంది. స్థానిక పెద్దలు బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో
## అమ్మవారికి తొలి చీరే సారే సమర్పణ

– నేటి నుండి కనకదుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



చిట్యాల సెప్టెంబర్ 21(సాక్ష్యం) చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా చిట్యాల పట్టణ పద్మశాలీలు ఆదివారం అమ్మవారికి చేనేత పట్టుచీర, సారెను సమర్పించారు.శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భాజా భజంత్రీల నడుమ కోలాటాలతో పల్లకిలో అమ్మవారి చీరతో పట్టణంలో శోభయాత్ర నిర్వహించి అమ్మవారి దేవాలయానికి చేరుకొని దేవస్థానం చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు చీర సారె అందజేశారు. అనంతరము అమ్మవారికి చీర అందజేసిన దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్,ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, గంజి సుధాకర్, రాపోలు లక్ష్మయ్య,గంజిఅంజయ్య,మిర్యాల ప్రకాష్,గంజి గోవర్ధన్ వనం అంజయ్య, జెల్లా రమేష్, తడక మురళి, కస్తూరి కృష్ణమోహన్, మిర్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

– మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
– రెండు ఊటభావులను, మహిళ భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే




**చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం)** మునుగోడు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో రూ.60లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు ఊట బావులను ఆదివారం ప్రారంభించారు. వీటి నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అదేవిధంగా గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవనంను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఆందోల్ మైసమ్మ దేవస్థానం అధ్యక్షులు చిలుకూరి మల్లారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అర్థ వెంకటరెడ్డి, ఐఓసీఎల్ సిబ్బంది, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శివాజీ నగర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దాం

– శివాజీ నగర్ కాలనీవాసులు




**చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం )** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దామని శివాజీ నగర్ కాలనీ వాసులు అన్నారు. ఆదివారం శివాజీ నగర్ కాలనీవాసులు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం శివాజీ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని శివాజీ నగర్ కాలనీవాసులు ఇట్టి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలిపారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో కాలనీవాసులు దేపరాజు, ఎరుకల రమేష్, మలిగే కృష్ణ, శ్రీరాములు, మలిగే బసవయ్య, జంగయ్య, నవీన్, మలిగే రమేష్, యాదయ్య అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్ అంబేద్కర్ మైదానంలో ప్రారంభం




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలో సంగారెడ్డి వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ డే వాలీబాల్ టోర్నమెంట్ ముగిసింది. సంగారెడ్డి వాలీబాల్ క్లబ్ టీం సభ్యులు ఆదిల్ పాషా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొత్తం 20 టీమ్ లు పాల్గొన్నాయి. అంతకు ముందు వాలీబాల్ టోర్నమెంట్ ను తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు గోపాల్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఆదేశించి ప్రసంగించారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి అదిల్ పాషా ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన సంగారెడ్డి ఆదిల్ పాషా టీమ్ కు రూ. 5 వేల నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో ఐఐటీ హైదరాబాద్ క్యాపస్ టీంకు రూ. 2 వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో డా.మధు, సేనాపతి, జియా, నర్సింలు, సురేష్, పవన క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెద్దల క్షేత్ర మహాస బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో ఎద్దలు కేంద్ర మాసగా పిలుచుకునే ఈ బతుకమ్మ మీకు మీ కుటుంబానికి సుఖ. శాంతులు ప్రసాదించాలని ఆశిస్తూ. ఆడపడుచులు రంగు. రంగులతో కూడిన ఇరుక్క పూలతో బతుకమ్మలను చాలా అందంగా పేర్చి. సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మల చుట్టూ పాట పాడుతూ తిరుగుతూ ఆడబిడ్డలంతా ఓచోట చోరీ నృత్యాలు. చేస్తూ అంగరంగ వైభవంగా ఆనందంగా తొమ్మిది రోజులు జరుపుకునే పండుగ. ఊరులో చూసిన సంబరాల్లో మునిగిపోతుంటారు. తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయ సంస్కృతిక ప్రత్యేక హోదాను కొలిచే విశిష్టమైన సంస్కృతి తెలంగాణ సొంతం. అయినా ఈ బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు . చైతన్య వికలాంగుల సంఘం అధ్యక్షులు ఉమ్మడి మెదక్ జిల్లా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



పార్థదేహానికి పూలమాలవేసి

## నివాళులర్పించినా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ మండలం, మల్యాల గ్రామానికి చెందిన కీ॥శే॥ తప్పెట్ల పవన్ మృతి చెందగా వారి పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా మహబూబాబాద్ శాసనసభ్యులు డా!! భూక్య మురళి నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి







**చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు. వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించడమే కాకుండా స్వయంగా భోజనం వడ్డించారు. అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 8 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించామని గుర్తు చేశారు. అందులో 5,789మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 1,248మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఊర చెరువు సుందరీకరణకు రూ.3.1కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుందరీకరణలో భాగంగా చెట్ల తొలగింపు, చెరువు కట్ట పటిష్టమయ్యే పనులు, కట్ట వెడల్పు పనులతో పాటు గ్రీనరీ రైలింగ్ వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ రజక కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కోయడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, ఉప్పు భద్రయ్య,సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, గంగ రాములు, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఎండి హన్ను భాయ్, గోశిక వినయ్, వీరమల్ల సత్తయ్య, కరీం, తొర్పునూరి రవి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**చౌటుప్పల్ సెప్టెంబర్ 21 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులోని లక్ష్మీ స్టీల్ ఎంపోరియం యజమాని డాకోజి యాదగిరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా తంగడపల్లి రోడ్డులో ఇటీవల మరణించిన పబ్బు శివకుమార్ గౌడ్ ఇంటికి వెళ్లి, శివకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చీరిక అంజిరెడ్డి ఇటీవల మృతి చెందగా, అంజిరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు పరామర్శించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కోయడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, ఉప్పు భద్రయ్య,సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, గంగ రాములు, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఎండి హన్ను భాయ్, గోశిక వినయ్, వీరమల్ల సత్తయ్య, కరీం, తొర్పునూరి రవి తదితరులు ఉన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ పై కుట్రతో విచ్ఛిన్నం చేసే వ్యక్తులకు మద్దతు లేదు



**నర్సంపేట సెప్టెంబర్ 21 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) పై కుట్ర పన్ని విచ్చినం చేసేందుకు వరంగల్ జిల్లాలో కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల సంఘ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు టీ. స్వామినాథ్ అన్నారు. నర్సంపేటలోని ఎస్ ఆర్ ఓకేషనల్ కళాశాల అవరణలో సురేష్ అధ్యక్షతన అదివారం టీడబ్ల్యూజేఎఫ్ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రెండు నెలల క్రితమే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ జరిగిందని, పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నికున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గతంలో యూనియన్ జిల్లా బాధ్యతలు గా ఉన్నవారు మూడేళ్లుగా జర్నలిస్టుల సమస్యలను, సంఘం అభివృద్ధిని పట్టించుకోకుండా సంఘాన్ని బలహీన పర్చిన వ్యక్తులు మళ్ళీ తమకే నాయకత్వం కావాలంటూ కుట్రలు చేస్తున్నారన్నారు. ఒకే పత్రికకు చెందిన ఆ నలుగురైదుగు యూనియన్ ను శాసిస్తున్నారన్నారు. చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్ధంగా యూనియన్ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రెండు నెలల క్రితం వరంగల్ జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ, కమిటీ ఎన్నిక జరిపించడం జరిగింది. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణంలో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచనతో సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్ధితో సంఘాన్ని చీల్చేందుకు ఈనెల 22 న మళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. విచ్ఛిన్నకర వ్యక్తుల చేస్తున్న చర్యలకు జిల్లాలోని జర్నలిస్టుల మద్దతు గానీ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలు అఓనేకం ఉన్నాయి. సమస్యలపై దృష్టి పెట్టకుండా, ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయి. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ ను చీల్చే కుట్రలు జరుగుతున్నాయి. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో భయటపడుతుంది. ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ విచ్ఛిన్నం కానివ్వబోమన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులు ఐక్యతతో విచ్ఛిన్నకర వ్యక్తుల శక్తులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ , జిల్లా కోశాధికారి భానోత్ సురేష్ , సహాయ కార్యదర్శి గాదం సురేష్ , కార్యవర్గ సభ్యులు కందలోజు శ్రీనివాస్ , శేట్టిపెల్లి విజెందర్ , తౌటు శ్రీకాంత్ , వల్లభనేని కిరణ్ , మామిండ్ల వీరారెడ్డి ,మాధరపు శ్రీనివాస్ ,వీరభద్రయ్య ,కె.భరత్ ,వెంకన్న ,నరేష్ ,వెంకన్న ,శ్యామ్ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గోన్నారు.

# భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

– పూజలో పాల్గొన్న మాజీ రాజ్య సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి
– భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ రమేష్ గుప్త కుటుంబ సభ్యులు

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతివంతమైన రోజు అమావాస్య కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. లిమాజీ రాజ్య సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలిఅమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాముఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆరిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగించారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

**భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ జడ్పీటిసి**

భగలాముఖి శక్తి పీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య రోజు న ట్రస్ట్ సభ్యులు శివ్వంపేట మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పబ్బా మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి అమావాస్యకు ఇక్కడ అన్నదాన కార్యక్రమం ఉంటుందని మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.



# ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా..?

ఈ పండ్లు..

ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటితో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.

గ్రీన్ టీ తాగుతున్నారా?

గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్నెస్పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ట్యానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి గ్రీన్ టీ తాగే వారిలో సన్బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందంటున్నారు శాస్త్రవేత్తలు.

టొమాటోతో టాటా..

మార్చితో మొదలయ్యే ఎండలు దాదాపు జూన్ వరకూ కొనసాగుతాయి. ఈ మూడునాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్టు కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల ఎండ వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

ఆలూతో..

బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే చాలామందికి ఇష్టం. అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడడంలో బాగా సహకరిస్తుంది. ఇది మేనిమెరుపుకీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. ఈ క్రమంలో బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి..!

## పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.

ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# సన్‌ఫ్లవర్ గింజలతో.. కొత్త మెరుపు!

చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.



### చర్మం శుభ్రపడటానికి..

సన్ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్లో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతో పాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

### పొడిబారిన చర్మానికి..

పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

### మిశ్రమ చర్మతత్వం ఉంటే..

మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి.

దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు.. చర్మం సైతం అందంగా కనిపిస్తుంది.

# కిడ్డీపూల్.. ఇలా శుభ్రం చేయాలట!



స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

పూల్ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లల విసర్జితాల వల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

బ్లీచ్తో..

కిడ్డీపూల్ని బ్లీచ్, బోరాక్స్తో శుభ్రం చేయచ్చు. బ్లీచ్ దుస్తులపై పడే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్రూమ్స్, కిచెన్ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే దీనికి క్లోరిన్ కూడా కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీ పూల్స్ అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్ని ఏర్పాటు చేయచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. ఈ క్రమంలో పూల్ సరఫరా చేసే కంపెనీ సూచనలు పాటిస్తే మంచిది.

పిల్లలు పూల్లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం. స్విమ్మింగ్కు ముందు పూల్ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

ఒకవేళ నీరు మురికిగా ఉంటే.. ఆ నీటిని పారబోసి, పూల్ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# లక్షల జీతం వద్దనుకుని.. చీరల వ్యాపారం ప్రారంభించి..!



సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్నీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది.సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్నీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది. కొన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధుల్లో కొనసాగింది. అయితే ఒకానొక సమయంలో తన ఉద్యోగంలో అసంతృప్తికి లోనైన ఆమె.. తన అంతిమ లక్ష్యం ఉద్యోగం కాదు, వ్యాపారమన్న విషయాన్ని గ్రహించింది. నెల తిరిగేసరికి లక్షలు కురిపించే ఉద్యోగాన్ని వదిలేస్తానంటే అందరూ వారించారు. అయినా వాళ్ల మాటలు పట్టించుకోకుండా వ్యాపారంలోకొచ్చి పలు సవాళ్లూ ఎదుర్కొందామె. అయినా స్వీయ నమ్మకమే తన వ్యాపారాన్ని నిలబెట్టిందంటోన్న రాధిక.. తన వ్యాపార ప్రయాణాన్ని ఓ షార్ట్ వీడియో రూపంలో ఇటీవలే ఇన్స్టాలో పంచుకుంది. ప్రస్తుతం అది వైరలవుతోంది.

### ఐఐటీల్లో చదవాలని..!

గురుగ్రామ్కు చెందిన రాధికది మధ్యతరగతి కుటుంబం. చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండే ఆమె.. స్కూలింగ్లోనే ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్లో చక్కటి ప్రతిభ కనబరిచిన ఆమె.. ఐఐటీరూర్కీలో 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్' పూర్తిచేసింది. ఇందులో టాప్2 ర్యాంకు సాధించిన రాధిక.. ఆపై 'ఐఐఎంఅహ్మదాబాద్'లో ఎంబీఏ చదివింది. తాను కోరుకున్నట్లుగానే మాస్టర్స్ చదివే క్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్లోనే ప్రముఖ సంస్థలో ఉద్యోగం సంపాదించిందామె. మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఇలా చిన్న వయసులోనే తన లక్ష్యాన్ని చేరుకోవడంతో ఆమె సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇదే ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది రాధిక.

### 'వ్యాపారమా? వద్ద'న్నారు!

'తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచినట్లు..' నచ్చిన ఉద్యోగంలోనే చేరినా, లక్షల కొద్దీ జీతం అందుకుంటున్నా.. రోజులు గడిచే కొద్దీ ఉద్యోగంపై ఆసక్తిని క్రమంగా కోల్పోయింది రాధిక. దాంతో తన అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించిందామె. అయితే నిత్యం సవాళ్లను ఎదుర్కోవడానికి ఇష్టపడే ఆమె.. సవాళ్లతో కూడిన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకుంది.'నచ్చిన ఉద్యోగంలో చేరాక కొన్నాళ్లు ఉత్సాహంగానే అనిపించింది. కానీ తర్వాత్తర్వాత నా అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించా. ఏదో తెలియని అసంతృప్తి వెంటాడేది. అయితే నేనో పెద్ద శారీ లవర్ని. ఈ ఇష్టాన్నే వ్యాపారంగా ఎందుకు మలచుకోకూడదు? అని ఆలోచించా. ఈ క్రమంలోనే ఉద్యోగం వదిలేసి చీరల వ్యాపారం చేస్తానంటే అటు మా ఇంట్లో వాళ్లు, ఇటు స్నేహితులు ఎవరూ ఒప్పుకోలేదు. బంగారం లాంటి ఉద్యోగం వదిలేసి చీరలు అమ్ముతావా? అందులో నష్టం వస్తే ఏం చేస్తావ్? అంటూ నిరాశపరచాలని చూశారు. అయినా ధైర్యం చేశా.. అలా 2023లో అనోరాపేరుతో ఓ శారీ బ్రాండ్ని ప్రారంభించా..' అంటూ తన వ్యాపార ప్రయాణం ప్రారంభమైన తీరు గురించి చెబుతోంది రాధిక.

### లైట్వెయిట్ శారీస్.. మా ప్రత్యేకత!

సాధారణంగా వ్యాపారమంటేనే సవాళ్లతో కూడుకున్నది. పైగా నష్టాలొచ్చినా నిలదొక్కుకునే ధైర్యం ఉండాలి. ఈ ధైర్యంతోనే తన శారీ లేబుల్ని ప్రారంభించిన రాధిక మొదట్లో పలు ఒడిదొడుకుల్నీ ఎదుర్కొంది. అయినా అక్కడే ఆగిపోకుండా.. పట్టుదలతో ముందుకు సాగిందామె.'ఎందుకో తెలియదు కానీ.. మహిళలు వ్యాపార రంగంలో రాణించలేరన్న అభిప్రాయమే ఈ సమాజంలో ఎక్కువగా ఉంది. ఇలా ఎదుటివారి మాటలు విన్నప్పుడు మొదట్లో నా శక్తిసామర్థ్యాలపై నాకే సందేహం కలిగింది. అసలు నేను సరైన దారిలోనే వెళ్తున్నానా? నా చీరలు ఈతరం అమ్మాయిలకు/మహిళలకు నచ్చుతాయా? అనిపించేది. అయితే వాళ్ల అభిరుచులేంటో తెలుసుకొని చీరలు రూపొందించడం ప్రారంభించాక.. ఈ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. క్రమంగా నా బ్రాండ్కు ఆదరణ పెరిగింది. ఈ తరం మహిళలు ఆయా ప్రత్యేక సందర్భాల్లో ధరించేలా విభిన్న చీరలు రూపొందిస్తున్నా. పండగలు, పెళ్లిళ్లు, పెళ్లి వేడుకలు, ఆఫీస్ పార్టీలు, నైట్పార్టీస్.. ఇలా విభిన్న అకేషన్స్ కోసం సంప్రదాయ, మోడ్రన్ శారీస్ డిజైన్ చేస్తున్నాం. అలాగే టై అండ్ డై, హ్యాండ్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ తరహా చీరలు కూడా మా వద్ద లభిస్తున్నాయి. చీరకట్టుతోనూ ఈ తరం మహిళలకు సౌకర్యాన్ని అందించడమే మా లేబుల్ ప్రత్యేకత! అందుకే మా దగ్గర రూపొందించే లైట్ వెయిట్ శారీస్ని ఎక్కువమంది మహిళలు ఇష్టపడుతున్నారు..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోంది రాధిక. ఎన్ని సవాళ్లు ఎదురైనా నచ్చిన పని చేయడంలో సొంతమయ్యే సంతృప్తి అత్యధిక జీతం అందుకునేటప్పుడూ కలగదని చెబుతోన్న ఈ యంగ్ ఆంత్రప్రెన్యూర్.. తమ అభిరుచులకు తగినట్లుగా కెరీర్ని ఎంచుకున్నప్పుడే రాణించగలం అని చెబుతోంది.




# టీమిండియా జైత్రయాత్ర

**పాక్‌పై భారత్ ఘన విజయం!**

**వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ విజయం**

**6 వికెట్ల తేడాతో మరోసారి పాకిస్థాన్ చిత్తు**

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ టీమిండియా విజయం సాధించింది. ఆదివారం జరిగిన సూపర్–4 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో మరోసారి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. అభిషేక్ శర్మ(39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులతో 74) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. సహిబ్జాద ఫర్హాన్(45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫహీమ్ అష్రఫ్(8 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 20 నాటౌట్) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో శివమ్ దూబే(2/33) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్ చెరొక వికెట్ పడగొట్టారు. టీమిండియా ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. లేకుంటే ఆ జట్టు తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి 7 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీకి తోడుగా.. శుభ్‌మన్ గిల్(28 బంతుల్లో 8 ఫోర్లతో 47), తిలక్ వర్మ(19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 30 నాటౌట్) మెరుపులు మెరిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో హారిస్ రౌఫ్(2/26) రెండు వికెట్లు తీయగా.. అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ చెరో వికెట్ తీసారు. 172 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా తమ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించింది. మరోసారి అభిషేక్ శర్మ ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. షాహిన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, సైమ్ అయుబ్‌లతో పాటు హరిస్ రౌఫ్‌లను అభిషేక్ శర్మ చితక్కొట్టాడు. అతనికి పోటీగా శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగడంతో పవర్ ప్లేలో భారత్ వికెట్ నష్టపోకుండా 69 పరుగులు చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 24 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ సైతం బౌండరీలతో చెలరేగడంతో 8.4 ఓవర్లలోనే భారత్ 100 పరుగుల మార్క్ అందుకుంది. హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను ఫహీమ్ అష్రఫ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్(0) భారీ షాట్ ఆడబోయి వెనుదిరగ్గా.. వరుస బౌండరీలతో చెలరేగిన అభిషేక్ శర్మను అబ్రార్ అహ్మద్ పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన సంజూ తడబడ్డాడు. అతన్ని హారిస్ రౌఫ్ క్లీన్ బౌల్డ్ చేయగా.. హార్దిక్ పాండ్యాతో కలిసి తిలక్ వర్మ భారీ షాట్లతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. మరోసారి పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అంతకుముందు భారత ఫీల్డర్లు తడబడ్డారు. చెత్త ఫీల్డింగ్‌తో పాకిస్థాన్‌కు భారీ స్కోర్‌ను సమర్పించుకున్నారు. ఏకంగా 4 క్యాచ్‌లు నేలపాలు చేసి మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. సహిబ్జాద ఫర్హాన్(45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫహీమ్ అష్రఫ్(8 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 20 నాటౌట్) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో శివమ్ దూబే(2/33) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్ చెరొక వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్‌కు ఆదిలోనే భారీ ఉపశమనం లభించింది. హార్దిక్ పాండ్యా వేసిన తొలి ఓవర్‌లోనే పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్జాద్ ఫర్హాన్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను అభిషేక్ శర్మ నేలపాలు చేశాడు. ఈ క్యాచ్ పట్టి ఉంటే అతను డకౌట్‌గా వెనుదిరిగేవాడు. కానీ అభిషేక్ శర్మ తప్పిదంతో బచాయించిన అతను భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. దూకుడుగా ఆడుతున్న మరో ఓపెనర్ ఫకార్ జమాన్‌ను హార్దిక్ పాండ్యా తన మరుసటి ఓవర్‌లో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. అయితే ఈ క్యాచ్ వివాదాస్పదమైంది. సంజూ శాంసన్ అందుకునే క్రమంలో నేలకు తాకినట్లు కనిపించింది. కానీ సంజూ గ్లోవ్స్ బంతి కిందకు ఉన్నాయని థర్డ్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై ఫకార్ జమాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. క్రీజులోకి వచ్చిన సైమ్ అయుబ్‌తో కలిసి ఫర్హాన్ చెలరేగాడు. వరుణ్ చక్రవర్తి వేసిన ఐదో ఓవర్‌లో 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సైమ్ అయుబ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను కుల్దీప్ యాదవ్ వదిలేసాడు. ఈ అవకాశంతో అతను చెలరేగగా.. పాకిస్థాన్ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. అనంతరం మరింత సమయోచితంగా ఆడిన ఈ జోడీ భారత బౌలర్లపై విరుచుకుపడింది.

వరుణ్ చక్రవర్తి వేసిన 8వ ఓవర్‌లో ఫర్హాన్‌కు మరో లైఫ్ లభించింది. ఈ ఓవర్ మూడో బంతికి అతను ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను అభిషేక్ శర్మ అందుకోలేకపోయాడు. దాంతో అది సిక్సర్‌గా మారింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ఫర్హాన్ మరో రెండు సిక్సులు బాది 34 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని శివమ్ దూబే విడదీసాడు. సైమ్ అయుబ్(21) క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 72 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

క్రీజులోకి వచ్చిన హుస్సేన్ తలత్‌కు కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. ఫర్హాన్‌ను శివమ్ దూబే క్యాచ్‌ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.

ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన మహమ్మద్ నవాజ్, సల్మాన్ అఘా ఆచితూచి ఆడారు. క్రీజులో సెట్ అయిన తర్వాత బ్యాట్‌కు పనిచెప్పాడు. శివమ్ దూబే వేసిన 18వ ఓవర్‌లో నవాజ్ ఓ సిక్స్‌తో పాటు బౌండరీ బాది 17 పరుగులు పిండుకున్నాడు. మహమ్మద్ నవాజ్(21)ను సూర్యకుమార్ యాదవ్ రనౌట్ చేయడంతో ఐదో వికెట్‌కు నమోదైన 34 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన ఫహీమ్ భారీ సిక్సర్ బాది మరుసటి బంతికే క్యాచ్ ఇవ్వగా.. శుభ్‌మన్ గిల్ నేలపాలు చేశాడు. ఈ క్యాచ్ పట్టి ఉంటే అతను 6 పరుగులకే వెనుదిరిగేవాడు. ఆఖరి ఓవర్‌లో ఫహీమ్ సిక్సర్ బాది జట్టు స్కోర్‌ను 170 పరుగుల మార్క్ ధాటించాడు.





# పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్

ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్దిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్–4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.



## సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టికి మరోసారి నిరాశే

భారత బ్యాడ్మింటన్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టికి మరోసారి నిరాశే ఎదురైంది. ఈ భారత ద్వయాన్ని ఫైనల్ ఫోబియా వెంటాడుతోంది. ఇటీవలే ముగిసిన హాంకాంగ్ ఓపెన్ ఫైనల్లో ఓడిన సాత్విక్–చిరాగ్ జోడీ.. తాజాగా చైనా మాస్టర్స్ టోర్నీలోనూ టైటిల్ ఫైట్‌లోనే వెనుదిరిగింది. అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన భారత ద్వయం అడుగు దూరంలో టైటిల్‌ను కోల్పోయింది. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో సాత్విక్–చిరాగ్ ద్వయం 19–21, 15–21 తేడాతో సౌత్ కొరియా ద్వయం సంగ్ జే–కిమ్ వాన్ హెూ చేతిలో ఓటమిపాలైంది. 41 నిమిషాల్లోనే ముగిసిన ఈ పోరులో కొరియా ద్వయం భారత జోడీపై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి గేమ్‌లో భారత్ ద్వయం పోరాడినప్పటికీ.. కొరియా జోడీ అవకాశం ఇవ్వలేదు. ఏకపక్షంగా సాగిన రెండో గేమ్‌లో కొరియా జోడీ ధాటికి భారత్ ద్వయం కోలుకోలేకపోయింది. సెమీఫైనల్లో సాత్విక్–చిరాగ్ జోడీ 21–17, 21–14 తేడాతో ఆరోన్ చియా–సో వీయ్(మలేసియా) జోడీని ఓడించింది. తమకంటే మెరుగైన ర్యాంకర్ జోడీని భారత ద్వయం ఓడించడంతో టైటిల్ కూడా గెలుస్తుందని అంతా భావించారు. కానీ భారత జోడీకి ఫైనల్లో నిరాశ తప్పలేదు. గతేడాది మేలో జరిగిన థాయిలాండ్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన సాత్విక్–చిరాగ్ జోడీ ఇప్పటి వరకు మరో టైటిల్ గెలవలేదు. ఇటీవల జరిగిన హాంగ్ కాంగ్ ఓపెన్ ఫైనల్లో చైనా ద్వయం చేతిలో ఓటమిపాలైంది. ఆగస్ట్‌లో జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత ద్వయం కాంస్య పతకం గెలిచింది. నిలకడగా రాణిస్తున్నా.. ఈ ఏడాది టైటిల్ నిరీక్షణ మాత్రం తప్పడం లేదు. ఈ టోర్నీ క్వార్టర్ ఫైనల్లోనే భారత స్టార్ షట్లర్ పీవీ సింధు వెనుదిరిగిన విషయం తెలిసిందే.



# పాకిస్థాన్ జట్టుపై రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం

పాకిస్థాన్ జట్టుపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ అనవసర రాద్ధాంతం చేసిందని విమర్శించాడు. భారత్ చేతిలో ఎదురైన ఘోర పరాజయం గురించి చర్చ జరగకుండా ఉండేందుకు అనవసర గొడవకు తెరలేపిందని ఆరోపించింది. అనవసర ఆరోపణలతో అందరి దృష్టిని మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు మళ్లించారని తెలిపాడు. ఆటగాళ్లతో బలవంతంగా కరచాలనం చేయించడానికి అతనేమి స్కూల్ టీచర్ కాదని అసహనం వ్యక్తం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో పాక్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు పాకిస్థాన్ ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకున్నారు. తాము ఏసీసీ, ఐసీసీ రూల్స్ నేపథ్యంలోనే పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడుతున్నామనే సందేశాన్నిచ్చారు. ఈ ఘటనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ జట్టు ప్రదర్శనను విశ్లేషించుకోవాల్సింది పోయి.. షేక్ హ్యాండ్ ఇవ్వలేదంటూ ఐసీసీకి ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా సూర్యకు షేక్ హ్యాండ్ ఇవ్వదని తమ కెప్టెన్‌కు చెప్పిన మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌పై చర్యలు తీసుకోవాలని, లేకుంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని హెచ్చరించింది. యూఏఈతో మ్యాచ్‌కు ఆలస్యంగా రావడంతో పాటు ప్రెస్ కాన్ఫరెన్స్‌లను బాయ్‌కట్ చేసింది. ఈ వివాదం నేపథ్యంలోనే భారత్, పాకిస్థాన్ జట్లు మరో మ్యాచ్‌కు సిద్ధమయ్యాయి. సూపర్–4లో భాగంగా మరికాసేపట్లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మాట్లాడిన అశ్విన్.. పాక్ తీరును తప్పుబడుతూ.. ఘాటైన విమర్శలు చేశాడు. 'భారత్–పాక్ పోరు ఉన్న హైప్‌ను భారత జట్టు ఎక్కడా తక్కువ చేయలేదు. కేవలం నిజాలను మాత్రమే చెప్పింది. సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెటర్ల మనోభావాలను మాత్రమే తెలిపాడు. సమస్యంతా పాకిస్థాన్ జట్టుదే. రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌పై పాక్ ఆందోళన చేయడం ఏ మాత్రం సరికాదు. ఓ విధంగా ఆయన పాక్ జట్టును రక్షించాడు. భారత జట్టు ముందే మ్యాచ్ రిఫరీకి తమ నిర్ణయం ఏంటో చెప్పింది. పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. కానీ ఎవరూ ఈ ఓటమి గురించి మాట్లాడలేదు. అందరూ ఆండీ పైక్రాఫ్ట్ గురించే చర్చించారు. అయినా బలవంతంగా ఆటగాళ్లతో కరచాలనం చేయించడానికి అతనేమీ స్కూల్ టీచర్ కాదు. ప్రిన్సిపల్ కాదు. సూర్య వద్దకు వెళ్లి పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయమని రిఫరీ చెప్పలేదు. కాబట్టి ఇందులో పైక్రాఫ్ట్ తప్పు లేదు.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు.




## అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మా ఓటమిని శాసించారు

**పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తమ ఓటమిని శాసించారని**



పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా అన్నాడు. ఇరు జట్ల మధ్య ఉన్న వ్యత్యాసం.. పవర్ ప్లేలో భారత ఓపెనర్ల విధ్వంసమేనని తెలిపాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో సమష్టిగా రాణించిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ ఓడించడం ఇది రెండోసారి. తొలి మ్యాచ్ ఓటమి అనంతరం మాట్లాడకుండా ముఖం చాటేసిన సల్మాన్ అలీ అఘా.. తాజా ఓటమిపై బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడాడు.' మేము ఇంకా పర్ఫెక్ట్ గేమ్ ఆడలేదు. కానీ ఆ దిశగా సాగుతున్నాం. ఇది గొప్ప మ్యాచ్. కానీ పవర్ ప్లేలోనే భారత ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. మా బ్యాటింగ్ సమయంలో 10 ఓవర్ల తర్వాత ఉన్న స్థానాన్ని చూస్తే.. అదనంగా 10-15 పరుగులు చేయాల్సింది. 170-180 పోరాడే లక్ష్యమే కానీ.. పవర్ ప్లేలోనే భారత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఇరు జట్ల మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం కూడా ఇదే. బౌలర్లు పరుగులు ఇస్తున్నప్పుడు బౌలర్లను మార్చాల్సి వస్తుంది. టీ20ల్లో ఇది సాధారణమే. ఈ మ్యాచ్‌లో ఓడినా మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. ఫకర్ జమాన్, ఫర్హాన్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. బౌలింగ్‌లో హారీస్ రౌఫ్ సత్తా చాటాడు. శ్రీలంకతో జరిగే మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్నాం.'అని సల్మాన్ అలీ అఘా చెప్పుకొచ్చాడు.

# శివమ్ దూబే అద్భుతమైన బౌలింగ్

## టీమిండియాను గట్టెక్కించాడు : టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే అద్భుతమైన బౌలింగ్‌తో తమను గట్టెక్కించాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పాకిస్థాన్ భారీ స్కోర్‌కు శివమ్ దూబేనే అడ్డుకట్ట వేసాడని కొనియాడాడు. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని, వారిది ఫైర్ అండ్ ఐస్ కాంబినేషన్ అని ప్రశంసించాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్–4 పోరులో సమష్టిగా రాణించిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ ఓడించడం ఇది రెండోసారి. ఈ విజయానంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్ తమ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ మ్యాచ్‌లో క్యాచ్‌లు వదిలేసిన ఆటగాళ్లందరికీ తమ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ఈమెయిల్ పంపించారని చెప్పాడు. 'ప్రతీ మ్యాచ్‌లోనూ మా ఆటగాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. దాంతో కెప్టెన్‌గా నా పని సులువు అవుతుంది. కుర్రాళ్లు గొప్ప ఆత్మవిశ్వాసం కనబర్చారు. మా బౌలింగ్ సమయంలో తొలి 10 ఓవర్ల తర్వాత కూడా ప్రశాంతంగా ఉన్నారు. డ్రింక్స్ బ్రేక్ తర్వాత.. ఇప్పుడే ఆట మొదలైందని మా వాళ్లతో చెప్పాను. బుమ్రా వైఫల్యం గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదు. అతనేం రోబో కాదు. అతనికి కూడా చెడు రోజులు ఉంటాయి. బౌలింగ్‌లో క్లిష్ట పరిస్థితుల నుంచి శివమ్ దూబే మమ్మల్ని గట్టెక్కించాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మధ్య మంచి బాండింగ్ ఉంది. ఒకరికొకరు బాగా సహకరించుకుంటారు. వారిది ఫైర్ అండ్ ఐస్ కాంబినేషన్. తొలి ఇన్నింగ్స్ అనంతరం క్యాచ్‌లు వదిలేసిన ఆటగాళ్లకు మా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ఈమెయిల్ చేశారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి మంచిగా కనిపిస్తోంది. నిన్న మైదానంలో డ్యూ కనిపించింది. తొలి రౌండ్ నుంచే మేం నాకౌట్ టోర్నీలా ఆడుతున్నాం. తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. అబుదాబిలో పిచ్ పూర్తిగా భిన్నమైనది. కానీ ఈ పిచ్ సాధారణమే. మాకు ఇది మరో మ్యాచ్ మాత్రమే. అర్ష్‌దీప్, హర్షిత్ స్థానంలో బుమ్రా, వరుణ్ తిరిగి వచ్చారు.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా తెలిపాడు. ఇది కొత్త మ్యాచ్ అని, సరికొత్త సవాల్ అని పేర్కొన్నాడు. జట్టు మూడ్ మాములుగానే ఉందని, పిచ్ కాస్త స్లోగా ఉన్నట్లు కనిపిస్తోందన్నాడు. బ్యాట్, బంతితో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నామని, తుది జట్టులో రెండు మార్పులు చేశామని తెలిపాడు. హసన్ నవాజ్, ఖుష్దిల్ షా ఈ మ్యాచ్ ఆడటం లేదని చెప్పాడు. టాస్ సమయంలో భారత్, పాకిస్థాన్ కెప్టెన్లు మరోసారి షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు. ఈ నెల 14న ఇరు జట్ల మధ్య లీగ్ మ్యాచ్‌లోనూ పాక్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పాకిస్థాన్ సారథి సల్మాన్ అలీ అఘాకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. మ్యాచ్ అనంతరం కూడా భారత ఆటగాళ్లు.. పాక్ ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకున్నారు. దాంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడాన్ని తప్పుబడుతూ పాకిస్థాన్ ఐసీసీకి ఫిర్యాదు చేసింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేసింది. కానీ ఐసీసీ మాత్రం తాజా మ్యాచ్‌కు కూడా ఆండీ పై క్రాఫ్ట్‌నే మ్యాచ్ రిఫరీగా నియమించింది.





## మోహన్‌లాల్ గారి అద్భుతమైన సినీ ప్రయాణానికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం తగిన గుర్తింపు: మెగాస్టార్ చిరంజీవి

మలయాళ అగ్రకథానాయకుడు మోహన్‌లాల్‌ను కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఎంపిక చేసింది. మలయాళంలోనే కాకుండా ప్రధాన భారతీయ భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించిన మోహన్‌లాల్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, మోహన్‌లాల్‌ను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిజేశారు "డియర్ లాలెట్టన్, ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించబడినందుకు హృదయపూర్వక అభినందనలు. మీ అద్భుతమైన ప్రయాణం, ఐకానిక్ పెర్ఫార్మెన్స్, భారతీయ సినిమాను సుసంపన్నం చేశాయి. నిజంగా ఇది మీకు తగిన గుర్తింపు'
ఈ సందర్భంగా మోహన్‌లాల్‌తో ఉన్న ఫోటోని షేర్ చేశారు మెగాస్టార్. మోహన్‌లాల్‌తో మెగాస్టార్ చిరంజీవికి మంచి అనుబంధం ఉంది. మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
ఈ నెల 23న జరిగే 71వ జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో భారత ప్రభుత్వం మోహన్‌లాల్‌ను ఈ అవార్డుతో సత్కరించనున్నారు.

## 'బ్యూటీ' అందరి మనసులకు హత్తుకునే చిత్రం..

### సక్సెస్ మీట్‌లో సీనియర్ నటుడు వీకే నరేష్

అంకిత్ కొయ్య, నీలఖి, వీకే నరేష్, వాసుకి ప్రధాన పాత్రలో విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. ఏ మారుతి టీం ప్రొడక్ట్, వానరా సెల్యూలాయిడ్, జీ స్టూడియో బ్యానర్లపై నిర్మించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించగా.. జె.ఎస్.ఎస్. వర్దన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం నాడు సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..

వీకే నరేష్ మాట్లాడుతూ .. ''బ్యూటీ' మూవీలోని సోల్ మా అందరినీ ప్రమోషన్స్‌లో ఎక్కువ మాట్లాడించేసింది. ఆ సోల్ ఇప్పుడు ఆడియెన్స్‌కి కనెక్ట్ అవుతోంది. దర్శక, నిర్మాతలకు సినిమా రిలీజ్‌కంటే ముందే శాలువా కప్పేశాను. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అవుతుందని నాకు ముందే తెలుసు. నా కెరీర్‌లో 350 మూవీలు చేసి ఉంటాను.. ఈ చిత్రానికి వచ్చిన రివ్యూలన్నీ కూడా ప్రింట్ అవుట్ తీసుకుంటున్నాను. ఇలాంటి రివ్యూలు నా జీవితంలో ఇంత వరకు రాలేదు. మా మూవీని ఇంత ఆదరించినా మీడియాకు థాంక్స్. నా కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. కానీ ఈ మూవీ నాకు మాత్రం ఎంతో స్పెషల్. ప్రతీ ఒక్కరికీ, అన్ని వర్గాల వారికి కనెక్ట్ అయ్యే చిత్రమిది. అందరి మనసులకు హత్తుకునే మూవీని తీసిన వర్దన్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది. సుబ్బు మంచి కథను ఇచ్చారు. సాయి కుమార్ కెమెరావర్క్ ఎంతో అందంగా అనిపించింది. విజయ్ పాల్ రెడ్డి గారు ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఒకే నెలలో సక్సెస్, ఫెయిల్యూర్ చూశాడు. నిండు కుండ తొణకదు అన్నట్టుగా నిర్మాత ఉన్నారు. నీలఖి అద్భుతంగా నటించారు. అంకిత్ కొయ్య ఇండస్ట్రీలో నిలిచిపోతాడు. విజయ్ బుల్గానిన్ మంచి సంగీతాన్ని అందించారు. లవ్, ఎమోషన్స్, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాలను జోడించిన ఈ మూవీని ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

అంకిత్ కొయ్య మాట్లాడుతూ .. ''బ్యూటీ' అందరికీ రీచ్ అయింది. క్లైమాక్స్ తరువాత అందరూ కన్నీళ్లు తుడుచుకుంటున్నారు. అదే మా విజయం.



ప్రీమియర్ల నుంచే మీడియా మాకు చాలా సపోర్ట్ చేసింది. మీడియానే భుజాన వేసుకుని ఆడియెన్స్ వరకు రీచ్ చేసింది. నా ఫ్రెండ్స్, సెలెబ్రిటీలకు షో వేస్తే.. వాళ్లకి నచ్చడంతో మరింతగా ప్రమోట్ చేశారు. మనం చేసే పని మాత్రమే కాదు.. మనం కూడా మాట్లాడాలి. నేను నటించిన ఏ మూవీ కూడా ఏ ఒక్కరినీ నిరాశపర్చలేదు. అంకిత్ కొయ్య అంటే మినిమం గ్యారెంటీ అనేది పక్కా. సినిమాను నిజాయితీగా తీస్తే సక్సెస్ అదే వస్తుంది. మన మీద ఎంత మంది రాళ్లు విసిరినా సరే వాటితోనే ఇల్లు కట్టుకుందాం. ఇంతలా మా మూవీని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

డైరెక్టర్ జె.ఎస్.ఎస్ వర్ధన్ మాట్లాడుతూ .. ''బ్యూటీ' మూవీని సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. 'బ్యూటీ' ప్రతీ ఒక్కరినీ ఎంటర్టైన్ చేస్తోంది. ఇప్పటి వరకు 15 థియేటర్లను విజిట్ చేశాను. ప్రతీ ఒక్కరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఇంకా చూడని వాళ్లంతా వెళ్లి చూడండి. ఏదో ఒక చోట.. ఎక్కడో ఓ సీన్‌కు ప్రతీ ఒక్కరూ కనెక్ట్ అవుతారు. సాయి ఇచ్చిన విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ ప్రధాన బలాన్ని ఇచ్చింది. ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ .. ''బ్యూటీ' ఆల్రెడీ కమర్షియల్‌గా సక్సెస్ అయింది. ప్రతీ ఒక్కరూ ఫోన్ చేసి ప్రశంసిస్తున్నారు. అద్భుతమైన మూవీ అని, గుండె బరువెక్కిందని మాట్లాడుతున్నారు. మీడియా, ఆడియెన్స్ ఇలా అందరూ గొప్పగా ఆదరిస్తున్నారు. మన జీవితాల్ని చూపించే, ప్రతీకగా నిలిచే చిత్రమిది. ఇది కేవలం సినిమా కాదు.. జీవితం' అని అన్నారు.
హీరోయిన్ నీలఖి మాట్లాడుతూ .. ''బ్యూటీ' మూవీని ఇంతలా ఆదరిస్తున్న మీడియాకి, ప్రేక్షకులకు థాంక్స్. నా పాత్రపై ప్రశంసలు కురిపిస్తున్న అందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ .. ''బ్యూటీ'లాంటి మంచి చిత్రాలు వచ్చినప్పుడు మీడియా ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటుంది. మీడియా నుంచి సానుకూలమైన స్పందన వచ్చింది. మంచి చిత్రాల్ని ఎప్పుడూ మీడియా ఎంకరేజ్ చేస్తూనే ఉంటుంది' అని అన్నారు.

రైటర్ ఆర్.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ .. 'మా 'బ్యూటీ'ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియాకు థాంక్స్. మేం థియేటర్ విజిట్‌కు వెళ్తుంటే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రతీ రోజూ షోలకు డిమాండ్ పెరుగుతోంది. అందరూ అన్ని పాత్రలకు కనెక్ట్ అవుతున్నారు. మహిళలు అయితే సినిమా చూసిన తరువాత కంటతడి పెట్టుకుంటున్నారు' అని అన్నారు.

కెమెరామెన్ సాయి కుమార్ ధారా మాట్లాడుతూ .. ''బ్యూటీ' విషయంలో నాకు టీం చాలా సహకరించింది. అంకిత్ బాగా నటించాడు. భాష రాకపోయినా నీలఖి అద్భుతంగా నటించింది. నరేష్ గారు, వాసుకి గారు ఈ సినిమాకు ప్రధాన బలం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా మూవీని ఇంతగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

## నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్, నిత్యా మీనన్ 'ఇడ్లీ కొట్టు' హార్ట్ టచ్చింగ్ ట్రైలర్ రిలీజ్


'కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్ గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్స్ పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్ గా ధనుష్ కి ఇది నాలుగో మూవీ. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. తన తండ్రిని ఒప్పిస్తూ "ఇడ్లీ గ్రైండర్ కొంటే పని తేలిక అవుతుంది, సమయం కూడా ఆదా అవుతుంది" అని చెప్పే సన్నిశంతో మొదలైన ట్రైలర్ అధంత్యం ఆకట్టుకుంది. ధనుష్ ఈ సినిమాలో మురళి పాత్రలో నటిస్తున్నారు. తన తండ్రి దగ్గర ఉన్న సంప్రదాయ ఇడ్లీ కొట్టు మీద మురళికి చాలా అనుబంధం ఉంటుంది. ఆ ఇడ్లీ బండి ఆ ప్రాంతంలో ఉన్న వాళ్లందరికీ చాలా సెంటిమెంట్. మురళి హోటల్ మేనేజ్‌మెంట్ లోకి వెళ్లి, అరణ్ విజయ్ చేసిన అశ్విన్ పాత్రతో కలిసి పనిచేస్తాడు. వ్యాపారం లాభాలు



పెరగడానికి మురళి సహాయం చేస్తాడు. కానీ అశ్విన్ నుంచి వచ్చే బెదిరింపులు మురళి భవిష్యత్తు మాత్రమే కాదు, తన తండ్రి పేరు, వారసత్వానికి సవాల్ గా మారుతాయి. దాంతో మురళి ఎదుర్కోబోయే సవాళ్లు, తన గౌరవం కోసం చేసే పోరాటమే కథలో ప్రధానంగా మారుతుంది. ట్రైలర్ లో ధనుష్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. తన పాత్రలో వేరియేషన్స్ ని అద్భుతంగా చూపించారు. నిత్యా మీనన్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి కెమిస్ట్రీ డిఫరెంట్ గా వుంది.
అరణ్ విజయ్, శాలిని పాండే, సత్యరాజ్ పాత్రలు కూడా కీలకంగా వున్నాయి. డైరెక్టర్ గా ధనుష్ హార్ట్ టచ్చింగ్ ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. G.V ప్రకాష్ కుమార్ బీజీఎం ఎమోషన్ ని మరింతగా ఎలివేట్ చేసింది. కిరణ్ కౌశిక్ కెమెరా వర్క్ బ్రిలియంట్ గా వుంది. డాన్ పిక్చర్స్ & వండర్‌బార్ ఫిల్మ్స్ నిర్మాణ విలువలు ఉన్నంతంగా వున్నాయి. ట్రైలర్ ఇడ్లీ కొట్టు అంచనాలుని మరింతగా పెంచింది. శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఇడ్లీ కొట్టు తెలుగు, తమిళ్ లో అక్టోబర్ 1న రిలీజ్ కానుంది.


## మహాభారం నా 30 ఏళ్ల కల

'మహాభారతం' సినిమా కోసం తాను 30 ఏళ్ల నుంచి కలలు కంటున్నట్లు- ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఇతిహాసానికి జీవం పోయడానికి తాను మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు- తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరో రెండు
నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలుకానున్నాయి. దీనిని ఒక సినిమాగా కాకుండా యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. ఈ సినిమా కోసం 30 సంవత్సరాలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాను. ఇది నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. మీ అందరూ మెచ్చేలా రూపొందించాలనుకుంటు-న్నా. దీనికోసం మీరంతా సిద్ధంగా ఉండాలి' అని ఆమిర్ తెలిపారు. గతంలో కూడా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడారు. దీన్ని ఒకే భాగంలో చూపించలేమని.. అందుకే సిరీస్‌లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు- చెప్పారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రూపొందనున్నట్లు- తెలిపారు. ఇండస్ట్రీలో ఎంతోమంది దర్శకులు దీనికోసం వర్క్ చేయనున్నారని .. స్టోరీ రాయడం పూర్తైన తర్వాత నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇక ఆమిర్‌ఖాన్ ఇటీ-వలే 'సితారే జమీన్ పర్', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం 'లాహోర్: 1947'లో నటించేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. ఇందులో సన్నీదేవోల్ కీలకపాత్రలో కనిపించనున్నారు.



## నాగార్జున శివ.. మూవీ రీరిలీజ్

కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ




ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు- తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి' అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ -టె-ండింగ్‌లో ఉన్నాయి.

## ఘనంగా కాదంబరి కిరణ్ స్థాపించిన 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం

నటుడు కాదంబరి కిరణ్ స్థాపించిన 'మనం సైతం'

12 వసంతాలుగా 'మనం సైతం' నిరంతర సేవలు

తెలుగు ఫిలించాంబర్‌లో పుష్కర మహోత్సవం పాల్గొన్న సినీ రాజకీయ ప్రముఖులు

కాదంబరి కిరణ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు

హైదరాబాద్: నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. పన్నెండేళ్లుగా సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఈ ఫౌండేషన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. నిరంతరం కాదంబరి కిరణ్ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ మాట్లాడుతూ, "సీనియర్ జర్నలిస్ట్ జీ. కృష్ణ గారి శిష్యుడిని. ఆ మహనీయుడి స్ఫూర్తితోనే సమాజిక సేవ ఆలోచన వచ్చింది. 12 ఏళ్లుగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాల్లో ఎందరో మహానుభావులు ఆశీర్వదించారు. మద్దతు తెలిపారు. వారందరి సహక ారంతోనే ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నాం" అని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ, "కరోనా సమయంలో వందలాది కుటుంబాలకు కాదంబరి కిరణ్ సాయం చేశారు. అవసరమైన కిట్లు అందించారు. అప్పటి నుంచి కిరణ్ గారు నాకు పరిచయం. రాజకీయాలకు సామాజిక సేవలకు సంబంధం లేదు. భారతీయుల్లో సేవా భావం ఉంటుంది. కిరణ్ సేవలకు మా మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి మాట్లాడుతూ, "సమాజంలో ఒకరికొకరు తోడైతేనే మనుగడ ఉంటుంది. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ పన్నెండేళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న సైతం ఫౌండేషన్ టీమ్‌కు, ఫౌండర్ కాదంబరి కిరణ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు. మీ సేవలు నిరంతరం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. మా మద్దతు మీకు ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు. ఫిలిం నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ, "మనం



సైతం ఫౌండేషన్ పుష్కర కాలం నుంచి ఇలా సేవలు చేయడం మామూలు విషయం కాదు. ముమ్ముందు చేసే సేవా కార్యక్రమాలకు నా మద్దతు ఉంటుంది" అని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, "కాదంబరి కిరణ్‌తో పాటు నేను కూడా జీ. కృష్ణ గారి శిష్యులం. మనసు పెట్టి చేసే పనిని ఆర్ట్ వర్క్ అంటారు. హార్డ్ వర్క్ కాకుండా ఆర్ట్ వర్క్‌తో కాదంబరి కిరణ్ సమాజ సేవ చేస్తున్నారు. సమాజం కోసం ఎంతో కొంత సేవ చేయాలని కోరుకునే కిరణ్‌కు మనందరి సపోర్ట్ ఉండాలి" అని అన్నారు. సినీ నిర్మాత చదలవాడ శ్రీనివాస రావు మాట్లాడుతూ, "ఆపదలో ఉన్నవారికి సేవ చేస్తే భగవంతుడు మనకు మేలు చేస్తాడు. కిరణ్‌కు దేవుడు మంచి మనసు ఇచ్చాడు" అని పేర్కొన్నారు. టీవీ9 జర్నలిస్ట్ ప్రుథ్వి మాట్లాడుతూ, "కరోనా సమయంలో ఆయన సేవా కార్యక్రమాలు నేను ప్రత్యక్షంగా చూశాను. ఎంతో మందికి నిత్యావసరాలతో పాటు ఆర్థిక సహాయం చేశారు" అని కొనియాడారు. జర్నలిస్ట్ సాయి మాట్లాడుతూ, "సినిమా వాళ్లు సాధారణంగా తమ ప్రచారాన్ని, ఎదుగుదలను కోరుకుంటారు. కానీ కాదంబరి కిరణ్ సమాజం కోసం నిరంతరం సేవ చేస్తారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి" అని అన్నారు. టీవీ5 మూర్తి మాట్లాడుతూ, "ప్రపంచంలో ఎన్నో సంస్థలు ఉన్నా, కాదంబరి కిరణ్ మనలో ఉన్న మనిషిని గుర్తు చేస్తున్నారు. ఎవరికైనా కష్టం వస్తే కన్నీళ్లు వస్తాయి. కానీ మనిషికి కష్టం వస్తే కాదంబరి కిరణ్ వస్తాడు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, టీవీ5 మూర్తి, సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్, ఏఎన్ఎన్ ఛానల్ సీఈఓ కంది రామచంద్ర రెడ్డి, ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, జర్నలిస్ట్ సాయి, టీవీ9 ప్రుథ్వి, కాజా సూర్యనారాయణ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, అశోక్ కుమార్, సురేష్ కొండేటి, టీఆర్ఎస్ రాఘవ, సాంబశివరావు, డీవీ రావు తదితరులు పాల్గొన్నారు. పీఆర్వో: కదలి రాంబాబు, దయ్యాల అశోక్.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756